విశాలాంధ్ర

వైయస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

గురువారం 28, డిసెంబర్ 2023 | 8 పేజీలు

మండల స్థాయిలోనే స్థానిక సమస్యల పరిష్కారం: జేసీ

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : గ్రామ స్థాయిలోని సమస్యలను.. మండల స్థాయిలోనే అర్జీదారుడు సంతృప్తి చెందేలా పరిష్కారం చూపాలని.. జి.గణేష్ కుమార్ అధికారులకు సూచించారు. బుధవారం ఒంటిమిట్ట ఎంపిడివో కార్యాలయంలో మండల స్థాయి "జగనన్నకు చెబుదాం" స్పందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ జి.గణేష్ కుమార్‌తో పాటు కడప ఆర్డీవో మధుసూదన్, డిప్యూటీ కలెక్టర్ ప్రత్యూష హాజరై ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించారు. జేసీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం మేరకు గ్రామ స్థాయి సమస్యలు.. మండల స్థాయిలోనే త్వరితగతిన పరిష్కారం అయ్యేలా మండల స్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జిల్లా కేంద్రానికి రాలేని వారి సమస్యలను స్థానికంగానే పరిష్కరించే దిశగా.. మండల స్థాయిలో ప్రతి బుధ, శుక్ర వారాల్లో ఒక్కొక్క రోజు ఒక్కో మండలంలో.. "జగనన్నకు చెబుదాం" కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తోందన్నారు.. అర్హతలు ఉండి ప్రభుత్వ పథకాలు అందుకోలేని వారు.. వెంటనే వారి పరిధిలోని సచివాలయాల్లో దరఖాస్తులు సమర్పించాలన్నారు. "జగనన్నకు చెబుదాం" కార్యక్రమం ద్వారా అందిన దరఖాస్తులను ఆయా శాఖల అధికారులు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని జేసీ అధికారులకు సూచించారు.

వైసీపీ ప్రభుత్వంలోనే అభివృద్ధి సాధ్యం

రూ.69 కోట్ల అంచనావేయంతో 17 కిలోమీటర్ల స్ట్రామ్ వాటర్ డ్రైన్‌లకు భూమి పూజ

ఉప ముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ బాష, నగర మేయర్ సురేష్‌బాబు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలోనే అభివృద్ధి సాధ్యమని కడప నగరాన్ని సుందరంగా తీర్చి దిద్దుతామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.బి. అంజాద్ భాష, నగర మేయర్ కే సురేష్ బాబు సంయుక్తంగా పేర్కొన్నారు. స్థానిక వై జంక్షన్ సమీపంలోని గురుకుల్ విద్యాపీట్ వద్ద రూ.69 కోట్ల అంచనా వేయంతో 17 కిలోమీటర్ల స్ట్రామ్ వాటర్ డ్రైన్ లకు భూమి పూజ కార్యక్రమం ఉపముఖ్యమంత్రి, మేయర్ చేతుల మీదుగా జరిగింది. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ కడప నగర అభివృద్ధిలో భాగంగా కడప నగరాన్ని ఒక మంచి నగరంగా తీర్చిదిద్దాలని కడప నగరాన్ని ఒక సుందర నగరంగా తీర్చిదిద్దాలనే ఆలోచనలో భాగంగానే అనేక అభివృద్ధి కార్యక్రమాలు కడప నగరంలో మీ అందరి సహాయ సహకారాలతో నిర్వహించకపోవడం జరుగుతోం దని అన్నారు. ఈ ప్రాంతాన్ని మనమందరం గతం నుండి చూస్తున్నామని కొద్దిపాటి వర్షం కురిసిన కూడా ఆ నీరు ఇండ్లలోకి చేరుతున్న పరిస్థితిని గమనించడం జరిగిందని, గతంలో వరదలు వచ్చిన సమయంలో తాను మరియు మేయర్ మోకాలి వరకు నీళ్లలో మునగడం జరిగిందని ఆ సమయంలోనే నగరంలోని కొన్ని వీధులన్నీ సందర్శించడం జరిగిందని, ఈ ప్రాంత వాసులకు ఎప్పుడు వర్షం వచ్చినా కూడా చాలా ఇబ్బందులకు గురైన పరిస్థితిని తామందరం గమనించారు కాబట్టే రాబోయే రోజుల్లో వర్షాలు వచ్చినా కూడా ఈ ప్రాంత వాసులకు ఇబ్బందులు ఉండకూడదని స్టోవ్ వాటర్ డ్రైన్స్ ఎంత అవసరమో తెలిసిందని చెప్పారు. ఈ కడప నగరం అంచలంచలుగా అభివృద్ధి చేయడం జరుగుతుందని, నగరంలో పెద్ద డ్రైన్స్ లేనందువలన ఎక్కువ మోతాదులో వర్షం వస్తే ఆ క్యారీయింగ్ కెపాసిటీ లేనందువలన ఆ ప్రాంతాలన్నీ మునక ప్రాంతాలుగా అవ్వడం జరిగిందని అన్నారు. ఆ కష్టాలన్నీ తెలిసిన తర్వాత 23 స్ట్రామ్ వాటర్ డ్రమ్స్ సంబంధించి రూ.69 కోట్ల అంచనా వ్యయంతో 17 కిలోమీటర్లు స్టోన్ వాటర్ డ్రమ్స్ శంకుస్థాపన చేయడం జరిగిందని చెప్పారు. రూ.2 వేల చిలుకు నిధులతో కడపనగరాభివృద్ధి జరుగుతోందని అన్నారు. అనేక రోడ్లు ఇప్పటికే రోడ్డు విస్తరణ పనులు చేయడం జరిగిందని అన్నారు. ఇంకా కొన్ని రోడ్లు వేగవంతంగా చేయడం జరుగుతుందని మొదటి విడతలో 16 రోడ్లు నిర్మాణం గురించి రాష్ట్ర ముఖ్యమంత్రితో విన్నవించడం జరిగిందని ఒకే మారు ఇన్ని రోడ్లు కాకుండా ముఖ్యమైన ప్రధానమైన 7 రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని చెప్పారని అన్నారు. సుమారు రూ. 400 కోట్ల రూపాయలతో రోడ్ల నిర్మాణం జరుగుతోందని అన్నారు. కడప నగరాన్ని శాశ్వత నీటి పరిష్కారం చేయాలని గతంలో ముఖ్యమంత్రిగా డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఉన్న సమయంలో సోమశిల బ్యాక్ వాటర్ నుండి కడప నగరానికి నీటిని తీసుకురావడానికి, కొప్పర్తికి నీళ్లు తీసుకురావడానికి ఆ పనులు అందించిన పరిస్థితి నుండి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి మరణాంతరం పాలకులు గానీ గత ప్రభుత్వం గానీ ఆ పథకాన్ని పూర్తిగా నిర్వీయం చేయడం జరిగిందని ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వచ్చిన పిదప కడప నగరానికి శాశ్వత నీటి పరిష్కారం కోరిన సందర్భంగా జిల్లా యంత్రాంగాన్ని కూడా ముఖ్యమంత్రి ఆదేశించడం జరిగిందని అన్నారు. కడప నగరానికి

-2లో

కుడ్య చిత్రాల కళాత్మక నైపుణ్యాలతో

విస్తృత అవకాశాలు

ఫైన్ ఆర్ట్స్ శాఖకార్యశాల ప్రారంభోత్సవంలో కుల సచివులు ఆచార్య వైపి వెంకటసుబ్బయ్య

విశాలాంధ్ర-కడప వైవీయూ : కుడ్య చిత్రకారుల కళాత్మక నైపుణ్యాలతో విస్తృత ఉపాధికి అవకాశాలు ఉన్నాయని యోగి వేమన విశ్వవిద్యాలయం కుల సచివులు ఆచార్య వై పి వెంకటసుబ్బయ్య అన్నారు. వైవీయూ ఫైన్ ఆర్ట్స్ విభాగాధిపతి డాక్టర్ కె. మృత్యుంజయరావు ఆధ్వర్యంలో "జీవన సంప్రదాయాలు" మ్యూరల్ పెయింటింగ్‌పై ఐదురోజుల కార్యశాల ను కులసచివులు ఆచార్య వై.పి. వెంకటసుబ్బయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుడిచిత్రాలతో విస్తృత శ్రేణి వ్యాపారాల ద్వారా ఉపాధి పొందవచ్చన్నారు. పబ్లిక్ లేదా ప్రైవేట్ రంగాలలో విస్తృత అవకాశాలు ఉన్నాయన్నారు. చారిత్రక సంఘటనను స్మారకంగా రికార్డ్ చేయడానికి ఇవి దోహదపడతాయన్నారు. కార్యశాలలో నిపుణుల మార్గదర్శకం ప్రస్తుత విద్యార్థులకు ప్రయోజనకరమన్నారు. రిసోర్స్ పర్సన్ వైజాగ్ కు చెందిన సమకాలీన కళాకారుడు కె. రవి, విజయవాడ, స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ (ఫైన్ ఆర్ట్స్) పి.సంతోష్ కుమార్‌లను అభినందించారు. విశ్వవిద్యాలయం పీజీ కళాశాల బాధ్య ప్రధానాచార్యులు ఆచార్య పుత్తా పద్మ మాట్లాడుతూ కళలు ఫైన్‌ఆర్ట్స్ డిపార్ట్మెంట్ వైవీయూ లో ఉండటం ఒక అదృష్టమనానారు. 15శతాబ్దం నుంచి నేటి వరకు చిత్రకళ అబివృద్ధి

-2లో

ఎర్రచందనం దుంగలు స్వాధీనం

విశాలాంధ్ర -రామాపురం : పాలకొండ లోని కోర్తిమడుగు బీటులో కోర్తిపెంట వద్ద అక్రమంగా తరలించడానికి 9 ఎర్ర చందనం దుంగలను స్వాధీనం చేసుకుని ఒక కూలిని అదుపులో తీసుకుని అరెస్ట్ చేసినట్లు వంగిమల బీటు సెక్షన్ ఆఫీసర్ భరణి కుమార్ తెలిపారు. పాలకొండలో కోర్తిమడుగు బీటులో ఎర్రచందనం అక్రమంగా తరలించడానికి సిద్ధంగా ఉన్నట్లు రహస్య సమాచారం రావడంతో రాయచోటి రేంజ్ అధికారి ఆదేశం మేరకు దాడి చేసి 9 ఎర్రచందనందుంగలు స్వాధీనం చేసుకొని తమిళనాడు రాష్ట్రం త్రిరువరణమలై చెందిన కూలి కృష్ణమూర్తిని అదుపులోకి తీసుకొని260 కేజీల బరువు గల తొమ్మిది దుంగలను స్వాధీనం చేసుకొని నిందితుని తిరుపతిలోని రెడ్ శాండిల్ కోర్టుకు తరలించినట్లు ఆయన తెలిపారు. ఈ దాడి చేసిన వారిలో బీట్ ఆఫీసర్లు మహబూబ్ బాషా బేస్ క్యాంప్ సిబ్బంది గురయ్యా ఖాదరవల్లి శీను రెడ్డయ్య రమణ కేశవ పాల్గొన్నారు.

సంక్షేమం ముసుగులో దోపిడీ

- రెండు మాసాల్లో రాక్షసపాలనకు విముక్తి

- వైసీపీ నేతలది వికృతానందం: టీడీపీ అగ్రనేతలు ఫైర్

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఎన్నికల ముందు విపక్ష నేత హొదాలో వైఎస్ జగన్ మైకు పట్టుకొని ఊరూరా తీసిన సుదీర్ఘ రాగం..బాదుడే బాదుడు ఓట్లేసి గెలిపిస్తే బాదుడు తగ్గుతుందని బాధలు తప్పుతాయని ఆయన నమ్మబలికారు. అధికారంలోకి వచ్చాక ఆ తరువాత అంతా రివర్స్. ఇసుకబాదుడు, మద్యం బాదుడు, పెట్రోల్‌పై పన్నుల బాదుడు, చెత్త పన్నుల బాదుడు, ఆస్తి పన్ను, సొంత ఇల్లుపై ఓటీఎస్ బాదుడు, కరెంట్‌పై బాదుడే బాదుడు అంటూ టీడీపీ నేతలు సెటైర్లు విసిరారు. స్థానిక పురపాలిక పరిధిలోని నాలుగవ వార్డులో బుధవారం నియోజకవర్గ ఇన్‌చార్జి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి సారధ్యంలో బాబు షూరిటీ - భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసులు రెడ్డి, సీనియర్ నాయకులు సురేష్‌నాయుడు, ఇన్‌చార్జి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వ హయాంలో విద్యుత్ ఛార్జీలు పెంచలేదని ప్రస్తుతం వైసీపీ ప్రభుత్వం మూడేళ్లలో 8సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి రూ.కోట్లలో ప్రజలపై భారం వేశారని దుయ్యపట్టారు. విద్యుత్ సంస్థలను తనఖా పెట్టి కోట్లాది రూపాయలు దారిమళ్లించారని ఆరోపించారు. రాష్ట్రంలో రాక్షసపాలన సాగిస్తూ వికృతానందం

మిర్చి రైతులను ఆదుకోవాలి: కాంగ్రెస్

విశాలాంధ్ర-పులివెందుల: మిర్చి రైతులను ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ పులివెందుల అసెంబ్లీ సమన్వయ కమిటీ సభ్యుడు కేతిరెడ్డి తిరుపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. సింహాద్రిపురం మండలం కుమ్మరాంపల్లి గ్రామం పరిధిలో సాగుచేసిన మిరప పంటను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పకృతి వాతావరణం అనుకూలించకపోవడంతో ఈ దపా ఎక్కువ విస్తీర్ణంలో మిరప పంట రైతులు సాగు చేయలేకపోయారు అన్నారు. అరకొరగా మిరప పంట సాగు చేసిన ధర గిట్టుబాటు కాలేదని రైతులు తెలిపినట్లు తిరుపాల్ రెడ్డి వెల్లడించారు. వారం క్రితం 52 కేజీలు వెయ్యి రూపాయలు చొప్పున ధర పలికిందని, ఇప్పుడు 1500 వందల నుంచి 1700 రూపాయల వరకు ధర ఉందన్నారు. అయినా సాగుకు ఖర్చు చేసిన పెట్టుబడితో పోల్చుకుంటే ధర గిట్టుబాటు కాలేదన్నారు. రైతులకు చేతల కష్టం తప్ప ఏమి మిగలలేదన్నారు. కావున ప్రభుత్వ స్పందించి మిరప రైతులను ఆదుకోవడంతోపాటు గిట్టుబాటులో కల్పించాలని కాంగ్రెస్ పార్టీ తరుపున కోరుతున్నట్లు తిరుపాల్ రెడ్డి తెలిపారు.

అలరించిన రంగస్థలం నాటక ప్రదర్శన

విశాలాంధ్ర-పులివెందుల: సింహాద్రి పురం మండలం నిడిల్ల గ్రామంలో ప్రదర్శించిన కాల జ్ఞాని శ్రీమద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వామి నాటకం అలరించింది. కాశీనాయన ఆరాధన ఉత్సవాలను పురస్కరించుకొని గ్రామ పెద్దల ఆధ్వర్యంలో మంగళ వారం రాత్రి ఈ నాటక ప్రదర్శన ఏర్పాటు చేశారు. నాటకంలోని అన్ని పాత్రలు రంగస్థలం నటులు మెప్పించారు. బ్రహ్మంగారి జీవిత చరిత్ర నాటక ప్రదర్శనలో కళాకారులు చక్కటి ప్రదర్శనలు ఇచ్చారు.

ఎంపీపీకి అంగన్‌వాడీల వినతి

విశాలాంధ్ర- యర్రగుంట్ల : సమస్యల సాధన కోసం గత కొన్ని రోజు లుగా ఉద్య మబాట పట్టిన అంగన్‌వాడీ కార్యకర్తలు బుధవారం ఎర్రగుంట్ల మండల పరిషత్ అధ్యక్షురాలు, స్థానిక ఎమ్మెల్యే డా.సుధీర్‌రెడ్డి తల్లి గారైన మూలె లక్ష్మీదేవమ్మకు వినతిపత్రం సమర్పించారు. న్యాయ పరమైన తమ డిమాండ్లకు మద్దతు ఇవ్వాలని వారు ఈ సందర్భంగా లక్ష్మీదేవమ్మను కోరారు. సమస్యలను ఎమ్మెల్యే ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు చొరవ చూపాలని అంగన్‌వాడీలు ఎంపీపీని కోరారు.

సిఎం దృష్టికి తీసుకుపోయి న్యాయం చేస్తాం :ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : అంగన్‌వాడీల సమస్యలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దృష్టికి తీసుకుపోయి న్యాయం చేస్తాం అని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు అంగన్ వాడీ లీడర్లకు హామీ ఇచ్చారు. అన్నమయ్య జిల్లా అంగన్ వాడి వర్కర్స్ హెల్పర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షురాలు సంధ్యాల సరోజమ్మ,ఎం.నిర్మల, సిఐటియు నాయకురాలు పద్మ,వనజ కుమారి తదితరులు సమన్వయంతో కలసి బుధవారం ఎమ్మెల్యే నివాసం వద్ద వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంగన్ వాడీల న్యాయమైన డిమాండ్స్ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోయి పరిష్కరించడానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే అంగన్ వాడీలకు హామీ ఇచ్చారు.

అస్తవ్యస్థంగా రహదారుల నిర్మాణం: టీడీపీ

విశాలాంధ్ర-వేంపల్లె: వేంపల్లె పంచాయతీ పరిధిలోని రహదారుల నిర్మాణం అస్తవ్యస్థంగా ఉందని టీడీపీ నాయకులు జయచంద్రారెడ్డి, డాక్టర్ డివి సుబ్బారెడ్డిలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్ ముఖ్య మంత్రిగా అధికారం చేపట్టి దాదాపు పాలన ముగింపు దశకు చేరిందన్నారు. ఇంత వరకు వేంపల్లె పంచాయతీ పరిధిలో రహదా రుల నిర్మాణం ఒక పద్దతి ప్రకారం జరుగలేద న్నారు. వారు ఇష్టారాజ్యంగా నిర్మాణం చేపట్టడం వల్ల ద్విచక్ర వాహన చోదకులు, పాదచారులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఎక్కడ పడితే అక్కడ ఎప్పుడు పడితే అప్పుడు రహదారి నిర్మాణం చేపడుతుండటంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని వాపోయారు. కొన్ని ప్రాంతాల్లో కేబుల్ తెగిపోవడం, మరికొన్ని ప్రాంతాలలో పైపులైన్ తెగిపోవడం జరుగుతోందని, దీని వల్ల ప్రజలకు తీవ్ర అంతరాయం కలుగుతోం దని వారు ఆరోపించారు. వీటిని గురించి మరమ్మతులు చేపట్టాలన్న ఆలోచన అధికారులకు రాలేదన్నారు. కేబుల్ వైర్లు, పైపులైను తెగిని చోట వాటిని మరమ్మతులు చేయకుండా అలాగే వదలేస్తున్నారని వారు మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి ప్రజలు నరకయాతన పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తంచేశారు. ఈ నాలుగున్నరేళ్లుగా ముఖ్యమంత్రి ఇడుపులపాయకు రాకపోకలు సాగిస్తున్నా రహదారుల నిర్మాణం ఆ పార్టీ నాయకులు జగన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లకపోవడం దురదృష్టకరమన్నారు. ఇంకా ఎన్నాళ్లు ఈ నరకయాతన అనుభవించాలో ప్రజలకు అర్థంకాక తలలుపట్టుకుంటున్నారని వారు వ్యాఖ్యానించారు. ఇప్పటికే వేంపల్లె ప్రజలు జగన్ పాలనపై తీవ్ర వ్యతిరేకతగా ఉన్నారన్నారు. ఇక దుకాణాదారుల అగచాట్లు చెప్పనలవికాదన్నారు. ఇప్పటికైనా అస్తవ్యస్థంగా ఉన్న రహదారుల నిర్మాణం జగన్ పాలన ముగిసే లోపు చక్కదిద్దాలని లేదంటే టీడీపీ అధికారంలోకి రాగానే రహదారులను చూడచక్కని దారులుగా తీర్చిదిద్దుతారని వారు పేర్కొన్నారు.

.. విస్తృత అవకాశాలు

(మొదటి పేజీ తరువాయి) గురించి క్లుప్తంగా వివరించారు. చిత్రకళ ఎంతో ఆకర్షణీయమైందని తెలిపారు. ఆర్ట్స్ అండ్ హ్యూమానిటీస్ డీన్ ఆచార్య టి.రామ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ విద్యాలయంలో కార్యశాల ద్వారా రూపొందించే కుట్టే చిత్రాలు ఆర్ట్ బ్లాక్ కు సరికొత్త శోభను ఇస్తాయని, సందర్శకులను ఆకర్షించి చక్కటి గుర్తింపుని తెస్తాయన్నారు. బిఓఎస్ చైర్మన్ ఆచార్య ఎంఎం వినోదిని మాట్లాడుతూ రంగులు, చిత్రాలు ఒక కొత్త లోకానికి తీసుకువెళతాయని చెబుతూ సృజనాత్మకత కల రంగం చిత్రకళ అని విశ్లేషించారు. చిత్రాలు చరిత్రలో తన వెంట తీసుకొస్తాయని తెలిపారు. కార్యశాల సంచాలకులు డాక్టర్ కె. మృత్యుంజయరావు మూడు రోజుల పాటు జరిగే కార్యశాల ఉద్దేశాన్ని వివరించారు. జాతీయ విద్యా విధానం- 2020 ప్రకారం ప్రయోగాత్మక విద్యలో భాగంగా కార్యాశాల నిర్వహిస్తున్నామన్నారు. కార్యశాల రిసోర్స్ పర్సన్‌లు విజయవాడ, స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ (ఫైన్ ఆర్ట్స్) పి.సంతోష్ కుమార్, వైజాగ్‌కు చెందిన సమకాలీన కళాకారుడు కె. రవిలు కుడ్య చిత్రాలపై ప్రయోగాత్మకంగా విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఫైన్ ఆర్ట్స్ డిపార్ట్మెంట్ అధ్యాపకులు కార్యశాల సమన్వయ కర్తలు సి. వెంకటేష్ బి. చినరాయుడు, బి. ఈరప్ప, ఎం.వాసవి, డాక్టర్ కె రెడ్డి శేఖర్ రెడ్డి, సాంకేతిక సహాయకులు సుధాకర్, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి బాస్ అహర్నిశలు కృషి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : బడుగు బలహీన వర్గాల వారి సేవలు కోసం భారతీయ అంబేద్కర్ సేన(బాస్) పేటీఎం రాష్ట్ర కార్యదర్శి కెవి రమణ పేర్కొన్నారు.ఈ సందర్భంగా బుధవారం మండలంలో బడుగు బలహీన వర్గాల దళిత గ్రామాల సమస్యలపై ఆరాదీశారు .బాస్ వ్యవస్థాపకులు పిటిఎం శివప్రసాద్ ఆదేశాలు మేరకు అన్ని మండలాల్లో కమిటీలు ఏర్పాటు చేస్తున్నామని ఈ కమిటీల ద్వారా దళితుల గ్రామాల్లోని సమస్యలు బడుగు బలహీన వర్గాల ఎదుగుదల గురించి ఈ కమిటీలు పనిచేస్తాయన్నారు. గతి పది సంవత్సరాలుగా బాస్ సేవా కమిటీలో పాల్గొన్న వారు దళితుల సమస్యలపై ఆరాధిసి సమస్యల పరిష్కరిస్తున్నారని ఆయన అన్నారు. ఎస్టీ ఎస్సీ బీసీ మైనార్టీ అగ్రకుల పేదల న్యాయమైన సమస్యలపై చట్టబద్ధమైన పోరాటాలు చేయటమే ఈ కమిటీ ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ముత్యాల మోహన్ కార్యదర్శి సింగన్న నాయకులు ధర్మ ,కర్ణాటక యాదవ్ సంఘం నాయకులు వెంకటేష్ ,డి ఎస్ ఎస్ నాయకులు అంజనప్ప, శ్రీనివాసులు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వంలోనే అభివృద్ధి సాధ్యం

(మొదటి పేజీ తరువాయి) శాశ్వత నీటి పరిష్కారం చేయాలని ఆలోచనతో జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించడం జరిగిందని అన్నారు. జిల్లా అధికారులు పర్యవేక్షించిన తర్వాత శాశ్వత నీటి పరిష్కారం కొరకు ప్రస్తుతం టెండర్ల ప్రక్రియలో ఉందని చెప్పారు. టెండర్ల కొరకు ఎవరు ముందుకు రావడం లేదని, మరో మారు టెండర్ల కొరకు పిలుపునివ్వడం జరిగిందని చెప్పారు. నగర మేయర్ కే సురేష్ బాబు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఎలాంటి అభివృద్ధి చర్యలకు నోచుకోక ప్రజలను ఇబ్బంది పెట్టడం జరిగిందని ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతోందని ఇది శుభ తరుణమని అన్నారు. రాబోవు రోజుల్లో కూడా కడప నగరాన్ని సుందర నగరంగా తీర్చిదిద్దుతామని ఈ సందర్భంగా ఆయన చెప్పారు. నగర మున్సిపల్ కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ మాట్లాడుతూ కడప నగరంలో అభివృద్ధిలో భాగంగా ప్రస్తుతం 23 స్ట్రామ్ వాటర్ డ్రైన్స్, 17 కిలోమీటర్ల తో నిర్మాణం చేయుటకు చర్యలు తీసు కోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమం లో నగర డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, సీని యర్ నాయకులు అఫ్జల్ ఖాన్, స్థానిక కార్పొరేటర్ మల్లికార్జున ఇతర కార్పొరేటర్లు షేక్ మహమ్మద్ షఫీ, సానపు రెడ్డి శివ కోటిరెడ్డి, రామ్ లక్ష్మణ్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, నాయకులు నారపరెడ్డి సుబ్బారెడ్డి ఆర్వి రమణారెడ్డి,మౌలా, కుమార్, సంధాని, పసుపులేటి మనోజ్, చైతన్య, సంపత్, పాల్గొన్నారు.

నేహాచే థియేటర్ పునఃప్రారంభం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక ముద్దనూరు రోడ్డులోని శ్రీ వెంకటేశ్వర పిక్చర్ ప్యాలెస్ థియేటర్‌ను బుధవారం లిల్లీ మూవీ చైల్డ్ ఆర్టిస్ట్ నేహా చే ప్రారంభించారు. ఇటీవల ఈ థియేటర్‌లో అత్యాధునిక ప్రొజెక్టర్, స్క్రీన్ వంటి హంగులతో పాటు ఏసీగా మార్పుదం జరిగింది. ఈ నేపథ్యంలో నేహాచే పునః ప్రారంభించారు. ఈ థియేటర్‌లో బుధవారం లిల్లీ సినిమా ప్రదర్శించారు. కార్యక్రమంలో లిల్లీ సినిమా నిర్మాత బాబురెడ్డి, థియేటర్ యాజమాన్యంతో పాటు ప్రేక్షకులు పాల్గొన్నారు.

గ్రామ రెవెన్యూ అధికారి మృతి

విశాలాంధ్ర - కమలాపురం : గ్రామ రెవెన్యూ అధికారి ఓబు లేసు మృతి చెందినట్లు బంధువు లు తెలిపారు. గ్రామ రెవెన్యూ అధి కారి మండలం తహసీ ల్దార్ కార్యాలయంలో టిచదిపి రాళ్ల గ్రామ రెవెన్యూ అధికారిగా విధులు నిర్వహిస్తున్న డి ఓబులేసు బుధవారం అనా రోగ్య కారణం చేత హైదరాబాద్ నగరంలోని ప్రైవేటు బసవతారకం హాస్పిటల్‌లో మృతి చెందినట్లు బంధువులు తెలిపారు.

..సంక్షేమం ముసుగులో దోపిడీ

(మొదటి పేజీ తరువాయి) పొందుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వంపని తీరును ప్రశిస్తే ప్రతిపక్షాలపై కేసులు పెట్టడం ఎంతవరకు సబబని వారు ప్రశ్నించారు. టీడీపీ హయాంలో రైతాంగానికి పనిముట్లు, పరికరాలు సబ్సిడీ ధరలపై ఉండేవని ప్రస్తుతం ఆ పరిస్థితులు లేవన్నారు. పాలకులు చెబుతున్న మాటలకు క్షేత్రస్థాయిలో చేసే పనులకు పొంతనే లేదని ఎద్దేవా చేశారు. జరగనున్న ఎన్నికల్లో టీడీపీని గెలిపించడం ద్వారా చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యేందుకు ప్రజలు అండగా నిలవాలని కోరారు. ముఖ్యమంత్రి సొంత జిల్లాలో వర్షాభావ పరిస్థితులతో పంటలు దెబ్బతిన్నప్పటికీ పరిహారం ప్రకటించకపోవడం దారుణమన్నారు. జిల్లాలోని అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.

టిడిపిని ఆదరించండి

విశాలాంధ్ర-సుండుపల్లె : మండల కేంద్రంలో టిడిపి నాయకులు బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొని టిడిపిని ఆదరించాలని టిడిపి మేనిఫెస్టో లోని సూపర్ సిక్స్ పథకాలను ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించారు. మండల కేంద్రంలోని శివాజీ నగర్ రామయ్య నగర్ వినాయక నగర్ తదితర ప్రాంతాలలో పర్యటించారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకుడు రామ్మోహన్ మండల అధ్యక్షుడు పల్లె రెడ్డప్ప శివరాం నాయుడు జనార్దన నాయుడు తెలుగు యువత నాయకులు సురేష్ నాయుడు జనార్ధన ఎల్వి రమణ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదల సొంతింటి కల సాకారం: శ్రీకాంత్ రెడ్డి

విశాలాంధ్ర-గాలివీడు:జగనన్న ప్రభుత్వంలో పేదల సొంతింటి కల నెరవేరిందని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి అన్నారు.బుధవారం గాలివీడు గ్రామం బలిజపల్లె జగనన్న కాలనీలో వేముల భారతి,వెంకటేష్‌ల నూతన గృహ ప్రవేశ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ నవరత్నాలు, పేదలందరికీ ఇల్లు పథకంలో భాగంగా ప్రతీ నిరుపేద సొంతింటి కలను సాకారం చేసుకుంటున్నారన్నారు.నియోజకవర్గంలో ప్రతీ గ్రామంలోనూ నిర్మితమవుతున్న జగనన్న కాలనీలు గ్రామాలను తలపిస్తున్నాయన్నారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపీపీ మిట్టపల్లి యదుభూషన్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు ఆవుల నాగభూషన్ రెడ్డి,మండల జేసీఎస్ కన్వీనర్ ఎస్ ఖాదర్ మోహిద్దీన్,వైకాపా నాయకులు కూరగాయల సుబ్బారెడ్డి,పరశురాం,తదితరులు పాల్గొన్నారు.

కుష్టు వ్యాధి నివారణపై సర్వే

విశాలాంధ్ర - రాజంపేట: పట్టణ కేంద్రంలోని రాజంపేట మున్సిపాలిటీ ఈడిగపాలెం వి పిహెచ్‌సి పరిధిలోని ఉస్మాన్ నగర్ సచివాలయం పరిధిలో బుధవారం ఎల్సిడిసి 2023-24 సంవత్సరానికి సంబంధించి కుష్టి వ్యాధి నివారణ పై సర్వేని డాక్టర్ సౌజన్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుష్టి వ్యాధి నివారణలో భాగంగా ఈనెల 20వ తేదీ నుండి జనవరి 12వ తేదీ వరకు కుష్టి వ్యాధి నివారణపై వార్డుల్లో సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యుపిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ అశోక్ చైతన్య, ముస్లిం మైనార్టీ నాయకులు అబ్దుల్ మునాఫ్, సచివాలయ ఏఎన్ఎం, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో వేడుకగా శాంతి హెూమం

విశాలాంధ్ర -రాజంపేట: ప్రజల్లో ఆధ్యాత్మికంగా భక్తి భావనను పెంపొందించాలనే లక్ష్యంతో రాజంపేట మండల కేంద్రంలోని పెద్ద కారంపల్లి పంచాయతీలో శ్రీమతి మన్నూరు రామలక్ష్మమ్మ, శ్రీ మున్నూరు నారాయణరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్నారై కె.కె. రెడ్డి గత నెలలో శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ నూతన దేవాలయానికి శ్రీకారం చుట్టి భక్తి శ్రద్ధలతో అట్టహాసంగా ప్రారంభించారు. నూతన ఆలయంలో అమ్మవారి విగ్రహాలు ప్రతిష్ఠించి 41 రోజులు పూర్తి అయిన సందర్భంగా బుధవారం వేద పండితులు ప్రత్యేక హెూమాన్ని నిర్వహించి పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు మన్నూరు సుబ్బారెడ్డి, ఎంపీటీసీ వరదరాజు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నమ్మించి మోసం చేసిన ముఖ్యమంత్రి జగన్
జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి మన్నూర్ అక్తర్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్ర ప్రజలను ఒక్కసారి ఛాన్స్ ఇవ్వండి అని నమ్మించి మోసం చేశాడని కడప జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి మన్నూర్ అక్తర్ అన్నారు. ఈ సందర్భంగా మన్నూర్ అక్తర్ మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో నిరుద్యోగులకు ప్రతి సంవత్సరము రెండు లక్షల ముప్పై వేలు జాబ్ క్యాలెండర్ , కడప స్టీల్ ప్లాంట్, సీపీఎస్ రద్దు, మద్యపానం నిషేధం, విద్యుత్ చార్జీలు పెంచనని, అమరావతి రాజధాని మార్చనని చెప్పి నిట్టనిలువునా మోసం చేశారన్నారు. చివరకు తన సొంత ఎమ్మెల్యే, ఎంపీలను మోసం చేశాడని చివరకి తనను అధికారములోకి తీసుకొచ్చిన ప్రశాంత్ కిషోర్ కి మోసం చేశాడని స్పష్టము చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య మైనారిటీ నాయకులు రాజంపేట అబ్దుల్ సలాం, బాబయ్య తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

విశాలాంధ్ర-గాలివీడు: ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలు అందించాలని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి,జిల్లా పరిషత్ చైర్మన్ ఆకెపాటి అమర్నాథ రెడ్డి అన్నారు. బుధవారం గాలివీడు పట్టణంలో డా.మహేష్ నాయక్ చే నూతనంగా ఏర్పాటు చేసిన ఆయుష్ చిన్నపిల్లల ఆసుపత్రిని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదలైన రోగులు ఖరీదైన వైద్యం చేయించుకోలేక ఇబ్బందులు పడుతున్నారని,అలాంటి వారికి సేవాదృక్పథంతో వైద్యసేవలందించాలని సూచించారు. ఈ ప్రారంభోత్సవానికి కడప మేయర్ సురేష్ బాబుతో పాటు స్థానిక ప్రజా ప్రతినిధులు వైస్ ఎంపీపీ మిట్టపల్లి యదుభూషన్ రెడ్డి,సింగల్ విండో అధ్యక్షులు వేదమూర్తి రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆవుల నాగభూషన్ రెడ్డి, మైనార్టీ నాయకులు ఖాదర్ మోహిద్దీన్, సర్పంచ్ కామసాని చెన్న కేశవరెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ రమేష్ రెడ్డి,వైపీపీ నాయకులు బ్రహ్మానంద రెడ్డి, దాసరి చిన్న రెడ్డి,నల్లాబత్తుని వెంకటరెడ్డి, సోని నాయక్, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమ్మెకు సంఘీభావం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : మున్సిపల్ కార్మికుల నిరవధిక సమ్మెలో కడప తెలుగుదేశం పార్టీ మాజీ ఇంచార్జ్ వివిస్ అమీర్‌బాబు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అలంకాన్ పల్లె లక్ష్మీ రెడ్డి పాల్గొని వారికి తెలుగుదేశం పార్టీ తరఫున బుధవారం సంఘీభావం తెలపడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ వైఎస్ జగన్మోహన్ రెడ్డి మున్సిపల్ కార్పొరేషన్ వారి ఓట్లు అన్ని వేయించుకొని మీకు ఇది చేస్తానని, అది చేస్తానని చెప్పి చివరకు ఏమీ చేయలేక వాళ్ళను నడి రోడ్డు మీదకి తీసుకొని వచ్చి కూర్చోబెట్టినాడు. ఈ ముఖ్యమంత్రినీ మేము ఒకటి అడుగుతున్నాం వారు అడుగుతున్న కోరికలు ఏమి గొంతెమ్మ కోరికలు కోరలేదు. అతి చిన్న చిన్న కోరికలు ఇవి కూడా తీర్చలేని దరిద్రమైన పరిస్థితిలో ఈ ప్రభుత్వం ఉంది అంటే సిగ్గుచేటన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఓట్లు వేసి వేయించి మన తెలుగుదేశం ప్రభుత్వంనీ అధికారంలోకి తీసుకొని రావాలని కోరారు. మన తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నాయకులు నారా చంద్రబాబు నాయుడుతో నారాలోకేష్‌తో మాట్లాడి మీ సమస్యలన్నిటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ విషయంపై మున్సిపల్ కార్పొరేషన్ కార్మికులు అందరూ ఆనందంతో ఆశాభావం వ్యక్తం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాలకొండ గుడి మాజీ చైర్మన్ బొగిరెడ్డి ఓబుల్ రెడ్డి, కడప తెలుగు యువత నగర అధ్యక్షులు మేకల వెంకటేశ్ యాదవ్, 6 వ డివిజన్ సీనియర్ నాయకులు మామిళ్ళ శివ, కడప తెలుగు యువత నగర ప్రధాన కార్యదర్శి హరినాథ్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వం దిగి వచ్చేంతవరకు అంగన్వాడీల పోరు ఆగదు

విశాలాంధ్ర - సుండుపల్లె : అంగన్వాడీలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం దిగి వచ్చేంతవరకు పోరు ఆగదని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ లీడర్లు హెచ్చరించారు.రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించక పోవడంతో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం ఏఐటీయూసీ సుండుపల్లి మండల అధ్యక్ష కార్యదర్శులు సుజాత సంధ్య అనురాధ తులసి దుర్గ రజిని భారతి ఆధ్వర్యంలో అంగనవాడి వర్కర్లు 16 వ రోజు చీపుర్లు చేతబట్టి చెత్తను ఊడ్చి వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. అనంతరం పౌరహక్కుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు లాయర్ రెడ్డయ్య అంగన్‌వాడీల నిరసనకు మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడి వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గత 16 రోజులుగా అంగన్వాడి వర్కర్లు, హెల్పర్లు రోడ్లపైకి వచ్చి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని శాంతి యుతంగా నిరసన కార్యక్రమాలు చేపడు తున్న ఈ ప్రభుత్వానికి చలనం లేదన్నారు.ఈ కార్యక్రమంలో పౌరహక్కుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు లాయర్ రెడ్డయ్య, బంజా రా సంఘం రాష్ట్ర నాయకులు శంకర్ నాయక్, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ లీడర్లు,రామతులసమ్మ, విజయ, రేణుక, లోకేశ్వరి, అనురాధ, ఇందిరా, రమణ కుమారి,అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులకు సమ్మెకు మాజీ ఎమ్మెల్యే వరద మద్దతు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ ఔట్‌సోర్సింగ్ కార్మికులు జీతాలు పెంచాలంటూ చేస్తున్న సమ్మెలో భాగంగా మున్సిపల్ కార్మికులు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదురుగా చేస్తున్న సమ్మెకు మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి, యువ నాయకుడు నంద్యాల కొండారెడ్డిలు మద్దతు తెలిపారు. న్యాయబద్ధమైన మీ పోరాటంలో మీ వెంటనే ఉంటాం అని మాజీ ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి పేర్కొన్నారు. వారి డిమాండ్లు నెరవేర్చుటకు పోరాటం చేస్తామని హామీ ఇచ్చారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మెన్ ఆసం రఘురామిరెడ్డి, మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

బీజేపీ కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షుడు నియామకం

విశాలాంధ్ర-కొండాపురం: భారతీయ జనతాపార్టీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులుగా కొండాపురం మండలం ఏటూరు గ్రామానికి చెందిన ఇరగం రమణారెడ్డిని నియమించడం జరిగింది. నియామక పత్రాన్ని కడప జిల్లా బీజేపీ అధ్యక్షులు వంగల శశిభూషన్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలను అనుసరిస్తూ ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ పార్టీ బలోపేతానికి తోడ్పడుతానని పేర్కొన్నారు. తనకు పదవికి సహకరించిన మాజీ మంత్రి దేవగుడి ఆదినారాయణరెడ్డి, జిల్లా అధ్యక్షులు శశి భూషన్‌రెడ్డి, దేవగుడి రాజేష్‌రెడ్డి, శివనారాయణరెడ్డి లకు ధన్యవాదాలు తెలియజేశారు.

ప్రతిభను వెలికి తీసేందుకే 'ఆడుదాం ఆంధ్ర'

విశాలాంధ్ర-గాలివీడు: క్రీడాకారుల్లో దాగిఉన్న ప్రతిభను వెలికి తీసేందుకే ఆడుదాం ఆంధ్రా పోటీలను ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోందని మిట్టపల్లి యదుభూషన్ రెడ్డి అన్నారు.బుధవారం గాలివీడు గ్రామంలో నిర్వహించిన క్రీడాపోటీలను ఎంపిడిఓ శేఖర్ నాయక్ తో కలసి ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో క్రీడల్లో ఆయన పాల్గొని క్రీడాకారుల్లో ఉత్తేజాన్ని నింపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 26వ తేదీ నుంచి ఫిబ్రవరి 10వ తేదీ వరకు 47 రోజుల పాటు ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు జరగనున్నట్లు తెలిపారు. గ్రామ సచివాలయం, మండల స్థాయిలో క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, టెన్నికా యిట్, ఖోఖో వంటి ఐదు విభాగాల్లో క్రీడా పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈకార్యక్రమంలో మైనారిటీ నాయకులు ఖాదర్ మోహిద్దీన్,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆవుల నాగభూషణరెడ్డి,వైస్ ఎంపీపీ-2 శ్రీనివాసులు,మాజీ వైస్ ఎంపీపీ రమేష్‌రెడ్డి,వైకాపా నాయకులు బ్రహ్మానంద రెడ్డి,పరశురాం, సుబ్బారెడ్డి, క్రీడాకారులకు, పాల్గొన్నారు.

అనిబిసెంట్ పాఠశాలకు కంప్యూటర్‌లు అందజేత

విశాలాంధ్ర -ప్రొద్దుటూరు: పట్టణంలోని పురపాలక ఉన్నత పాఠశాలలో బుధవారం 7 కంప్యూటర్లను కెనరా బ్యాంక్ వారు అందచేశారు. వీటి విలువ సుమారు రూ.3లక్షలు ఉంటుందని వారు తెలిపారు. ఈ పాఠశాలలో 1979వ సంవత్సరంలో చదివిన పూర్వ విద్యార్థి మరియు కెనరాబ్యాంక్‌లో డీజీఎం మంగళూరులో పనిచేయుచున్న బి.సత్యనారాయణ వారి బ్యాంకు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కెనరా బ్యాంక్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ కడప రీజియన్ మురళీమోహన్ ముఖ్య అతిథిగా, అతిథులుగా శేఖర్, డివిజనల్ మేనేజర్ ఉష, ప్రొద్దుటూరు గాంధీరోడ్డు మేనేజర్ శ్రీకాంత్‌లు హాజరయ్యారు.

హరిప్రసాద్ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్రంలో జిల్లాలో బలిజలకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీతోనే సమన్యాయం జరిగిందని బలిజ సంఘం నాయకులు స్పష్టం చేశారు. కడప నగరంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పలువురు బలిజ నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న లేకున్నా బలిజలకు ఇచ్చిన న్యాయం ఏమిటో అందరికీ తెలుసని పేర్కొన్నారు. గత తెలుగుదేశం పార్టీ హయాంలో ఎన్నికలకు రెండు రోజుల ముందు టిడిపి నేత హరిప్రసాద్‌కు అడా చైర్మన్ పదవి ఇచ్చారని కనీసం కుర్చీలో కూడా అవకాశం లేకుండా కంటిచూపు చర్య ఇచ్చారన్నారు. 2014 ఎన్నికల్లో టిడిపి నేత దుర్గాప్రసాద్ పోటీ చేస్తే పార్టీని దిక్కరించాను అంటూ సస్పెండ్ చేశారనేది గుర్తు చేశారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అడా చైర్మన్ గా సింగసాని గురు మోహన్‌కు ఇచ్చారని గుర్తు చేశారు. తెలుగుదేశం పార్టీలో బలిజలకు స్థానం లేదని కేవలం రాష్ట్ర ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. కడప నగరంలోని కృష్ణ సర్కిల్ వద్ద ఉన్న శ్రీకృష్ణదేవరాయల విగ్రహ అభివృద్ధి కోసం డిప్యూటీ సీఎం అంజాద్ బాషా, మేయర్ సురేష్ బాబులు ఎంతో కృషి చేస్తున్నారన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి బలిజలు ఎప్పుడు అండగా ఉంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణస్వామి రాయల్, రాము, తోట కృష్ణ, సుదర్శన్ రాయల్, చెన్నంశెట్టి మురళి, బండారు సత్యనారాయణ, శివ కేశవ, బండి నరసింహ బాబు, కేకే కృష్ణ హరి, రాధాకృష్ణ, మల్లేశ్వరి, నరసింహులు, పసుపులేటి భద్రుడు, వెంకట్ సుబ్బయ్య, వెంకటేష్, జి రఘు,సాంబయ్య, మాజీ కౌన్సిలర్ ఉమామహేశ్వరి, కో ఆప్షన్ సభ్యురాలు పత్తి రాజేశ్వరి,కార్పొరేటర్లు రెడ్డి ప్రసాద్, మల్లికార్జున కిరణ్, బలిజ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీని బలోపేతం చేయాలి

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : బహుజన్ సమాజ్ పార్టీ కడప జిల్లా కమిటీ సమావేశం స్థానిక పార్టీ కార్యాలయం నందు జిల్లా అధ్యక్షులు డిఎస్ జయరామ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బహుజన సమాజ్ పార్టీ కడప జిల్లా ఇన్చార్జి సగిలి గుర్రప్ప, దానం బాబు, జిల్లా ఉపాధ్యక్షులు బాలచంద్ర ప్రధాన కార్యదర్శి ఓబయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా సగిలి గుర్రప్ప మాట్లాడుతూ బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బక్క పరంజ్యోతి ఆదేశాల మేరకు కడప జిల్లాలో ఏడు అసెంబ్లీ లోరానున్న సార్వత్రిక ఎన్నికలకు సన్నిధానం కావాలని అలాగే జనవరి మూడవ తారీకు సావిత్రిబాయి పూలే జయంతి సభలను ఘనంగా నిర్వహించాలి సెంట్రల్ పార్టీ పండు కడప జిల్లాకు రెండు లక్షల రూపాయలు ఇవ్వడం జరిగింది. దాన్ని కూడా పూర్తి చేయాలని జనవరి 15వ తారీకు బెహన్ కుమారి మాయావతి జన్మదిన కార్యక్రమాన్ని అన్ని ప్రాంతంలో ఘనంగా నిర్వహించాలని ఫిబ్రవరి నెల 10వ తారీఖు బెహన్ కుమారి మాయావతి విజయవాడలో జరుగు భారీ బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా హాజరు అవుతున్న సందర్భంగా కడప జిల్లా నుండి పెద్ద ఎత్తున ఈ బహిరంగ సభకు హాజరు కాగలరని కార్యకర్తలకు పిలుపునివ్వడం జరిగింది. అతి త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో బహుజన సమాజ్ పార్టీ సత్తాఏమిటో చాటుకోవాలని ఇప్పటినుండి ప్రతి గ్రామంలోని బహుజన ప్రజలను ఏకం చేసి బహుజన రాజ్యం కోసం ప్రజలను సన్నద్ధం చేయడానికి బహుజన సమాజ్ పార్టీ ప్రతి కార్యకర్త సైనికుల పనిచేయాలని బిఎస్పీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు అసెంబ్లీ అధ్యక్షులు నాగార్జున, ఉపాధ్యక్షులు ఏసోబు, ప్రొద్దుటూరు అసెంబ్లీ నాయకులు భాష తదితర అసెంబ్లీ కార్యకర్తలు హాజరయ్యారు.

డ్వాక్రా మహిళలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

అన్నమయ్య జిల్లా డ్వాక్రా డిఆర్డిఏ పిడి సత్యనారాయణ

విశాలాంధ్ర-రాయచోటి రూరల్ : అన్నమయ్య జిల్లాలోని ప్రతి గ్రామంలో ఉన్న డ్వాక్రా మహిళలు ప్రభుత్వం ఏర్పాటుచేసిన మౌలిక వసతులను సద్వినియోగం చేసుకోవాలని అన్నమయ్య జిల్లా డిఆర్డిఏ డ్వాక్రా పిడి సత్యనారాయణ బుధవారం తమ కార్యాలయంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మండలంలో డ్వాక్రాధికారి ఏపిఎం డ్వాక్రా సీసీలు ఆనిమేటర్లు డ్వాక్రా సంఘాల వద్దకు వచ్చి సున్నా వడ్డీకే రుణాలు పంపిణీ చేస్తూ అతి తక్కువ వడ్డీతో ప్రభుత్వం ద్వారా ఆరు మాసాలకు ఒకసారి బ్యాంకుల నందు రుణాలు ఇస్తున్నామని ఆయన అన్నారు. ప్రతి నెల నెల 5వ తేదీ లోపల సక్రమంగా పొదుపు సంఘాల ద్వారా కట్టుకుంటే ఆ సంఘానికి మంచి గుర్తింపు వస్తుందని ఆయన అన్నారు. ప్రతి గ్రామములో ప్రతి మండలములో మహిళలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని అందుకు సంబంధించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి డ్వాక్రా మహిళల కోసం అనేక పథకాలు ఏర్పాటు చేశారని ఆయన తెలిపారు. చిన్న చిన్న వ్యాపారాలు చేసుకొని డ్వాక్రా మహిళలు అభివృద్ధి చెందడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన తెలియజేశారు. ఎక్కడైనా మండల స్థాయి గ్రామస్థాయి డ్వాక్రా అధికారులకు అవినీతికి పాల్పడితే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన గుర్తు చేశారు.

రాష్ట్రంలో గారడి తప్ప అభివృద్ధి శూన్యం

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతుగుంట రమేష్ నాయుడు

విశాలాంధ్ర -రాజంపేట: సొమ్ము కేంద్రానిది సోకు రాష్ట్రానిదని, రాష్ట్రంలో గారెడి తప్ప అభివృద్ధి శూన్యమని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, సంద్యాల జిల్లా ఇన్చార్జి పోతుగుంట రమేష్ నాయుడు అన్నారు. ఈ సందర్భంగా పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర శాఖ పిలుపుమేరకు రాష్ట్రంలో ఉన్న అన్ని చౌక దుకాణాల ద్వారా బియ్యం సరఫరా చేస్తున్న ఆటోలకు మోడీ బొమ్మతో కూడిన స్టిక్కర్లు అతికించడం జరిగిందన్నారు.కరోనా సమయం నుండి మరో ఐదు సంవత్సరాలు వరకు కూడా మోడీ ఉచితంగా బియ్యం పేద ప్రజలకు అందిస్తున్న కింది స్థాయిలో ప్రజలకు జగనన్న బియ్యం సరఫరా చేస్తున్నట్టు అబద్ధాలు చెబుతూ ప్రజలను మభ్యపెడుతున్నా రన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి ఈ విషయం తీసుకెళ్లినప్పుడు స్టిక్కర్ వేయడానికి కూడా మా దగ్గర డబ్బులు లేవు మీరే వేసుకోండి అని అధికారులు చెప్పడంతో రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఆటోలకు మోడీ స్టిక్కర్ అతికించడం జరిగిందన్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు నుండి కూడా సంపద సృష్టించకుండా వివిధ మార్గాల్లో అప్పులు చేస్తూ బటన్ నొక్కడం డప్పు కొట్టుకోవడం తప్ప అభివృద్ధి జరగలేదన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం ద్వారా వచ్చే నిధులన్నీ కూడా లేదా స్కీమ్స్ అన్నీ కూడా తమ పథకాలుగా చెప్పుకుంటూ ఈ ప్రభుత్వం స్టిక్కర్ ప్రభుత్వం అయిందని, రాబోయే రోజుల్లో మిమ్మల్ని ఇంటికి పంపించడానికి ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చెప్పే మాయ మాటలను ప్రజలు నమ్మేస్థితిలో లేరన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపగల ఆదినారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శి జీకే నాగరాజు, బిజెపి సీనియర్ నాయకులు భీమిశెట్టి వెంకటేశ్వర్లు, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈ సూర్యచంద్ర, మండల ఉపాధ్యక్షులు డాక్టర్ వేణు ప్రసాద్ రాజు, రైల్వే కోడూరు అసెంబ్లీ కన్వీనర్ గాదెల శ్రీనివాసులు, బిజెపి నాయకులు పవన్, మోహన్ ,వినోద్ ,గణేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

20వ వార్డులో ఎమ్మెల్యే సుధీర్ పర్యటన

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఎర్రగుంట్ల పురపాలిక పరిధిలోని 20వ వార్డు రాణివనం ప్రాంతంలో బుధవారం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి మున్సిపల్ చైర్మన్ మూలె హర్షవర్ధన్‌రెడ్డి, వార్డు కౌన్సిలర్ మహ్మద్ ఆలీతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికీ తిరుగుతూప్రజలను స్వయంగా కలుసుకొని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులకు అందుతున్నాయా లేదా అన్న అంశంపై ఆరా తీశారు. రాజకీయాలతో నిమిత్తం లేకుండా అర్హులందరికీ సంక్షేమ ఫలాలు దక్కుతున్నాయని ఆయన గుర్తుచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడుతూ ఎర్రగుంట్ల అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నానని గత పాలకులు వివిధ హోదాలో ఉన్నప్పటికీ చేసింది శూన్యమని విమర్శించారు. తన హయాంలో అభివృద్ధి పనులు వేగవంతం అయ్యాయని గుర్తుచేశారు.

ఎమ్మెల్యే దృష్టికి పలు సమస్యలు

రాణివనం ప్రాంతంలో పందులు, కుక్కలు పెద్ద సంఖ్యలో సంచరిస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నాయని వివరించారు. దోమల బెడద అధికంగా ఉందని ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా నాయకులకు బాణాసంచా పేలుళ్ళ, పూలమాలలతో పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. పలువురు దుశ్శాలువలతో నేతలను సత్కరించారు. వార్డులోని వృద్ధులను ఎమ్మెల్యే ప్రత్యేకంగా పలుకరిస్తూ వారిని ఆప్యాయంగా దగ్గరకు తీసుకొని యోగక్షేమాలను అడిగి తెలుసుకోవడం కనిపించింది. ఎమ్మెల్యే పర్యటన మొత్తం ఇంటింటికీ తిరుగుతూ అక్కడక్కడ అరుగులపై ఆసీనులైన ప్రజలతో మమేకం అయిన తీరు ఎన్నికల ప్రచారాన్ని తలపింపచేసింది.ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు మహ్మద్‌రఫీ, మాజీ ఎంపీటీసీ మాబుతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు, పలువురు ప్రజాప్రతి నిధులు పాల్గొన్నారు.

పసుపులేటి శంకర్‌కు డాక్టరేట్

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : ప్రముఖ ఆధ్యాత్మిక ఉపన్యాసకుడు పసుపులేటి శంకర్ కు ఆసియ అంతర్జాతీయ సాంస్కృతిక పరిశోధన విశ్వావిద్యాలయము ఆధ్యాత్మికము, దైవత్వము రంగములో డాక్టరేట్ ప్రకటించింది. శంకర్ వై.ఎస్.ఆర్ కడప జిల్లా ధార్మిక సంస్థల పరిరక్షణ సమితి అధ్యక్షుడుగా ఒంటిమిట్ట పోతన సాహిత్య పీఠము అధ్యక్షుడుగా టిటిడి ధర్మాచార్యులుగా సమరసత సేవా సంస్థ కడప కన్వీనర్‌గా కడప లోని బిత్రా పట్టాభిరామయ్య భగవద్గీత సత్సంగము గౌరవ అధ్యక్షుడుగా మరికొన్ని బాధ్యతలు కలిగివున్నారు. రాయలసీమలో వందలాది ఉపన్యాసలు ఇచ్చారు. తిరుపతిలోని సంస్కృత విశ్వా విద్యాలయములో జాతీయ స్థాయిలో జరిగిన సనాతనము భారతీయము సదస్సులో ఢిల్లీ, మధ్యప్రదేశ్, జార్ఖండ్, కర్ణాటక, తెలంగాణా, మైసూర్, హర్యానా సంస్కృత విశ్వ విద్యాలయాల ఛాన్సెలర్లు శంకర్ కు 30/09/2023న సనాతన ధర్మ సారధి బిరుదు ప్రసాదించారు. న్యూ ఢిల్లీ లోని కళానిలాయము వారు ఆధ్యాత్మిక రంగములో శంకర్ చేసిన సేవలకు స్వర్ణ నంది అవార్డు తో గౌరవించారు. పాత్రికేయుడుగా విభిన్న రచనలను వ్రాసినం దుకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము రాష్ట్ర ప్రభుత్వ ప్రథమ ఉత్తమ జర్నలిస్ట్ అవార్డు ఇచ్చింది. భారత ప్రభుత్వము మానవ వనరుల శాఖ నెహ్రూ యువకేంద్రము ద్వారా ఉత్తర భారతీయులకు తెలుగు భాష, సంస్కృతి, సంప్రదాయాలను చక్కగా చెప్పినందుకు భారత ప్రభుత్వ సంయుక్త కార్యదర్శి ప్రత్యేకంగా అభినందిస్తూ నగదు బహుమతి ఇచ్చారు. కడప భగవద్గీత సంఘము ద్వారా గత 36 సంవత్సరాలనుండి రాజరాజేశ్వరి దేవాల యాములో ప్రతిరోజు సత్సంగముతో పాటు విద్యార్థులకు సనాతన ధర్మము గీత పఠనము జరుగుతున్నది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము విడిపోయినప్పుడు ఒంటిమిట్ట కోదండ రామాల యము కొరకు శ్రీ కోదండరామ దేవస్థాన పరిరక్షణ కమిటీ ఏర్పరచి ఒంటిమిట్ట దేవాలయములో శ్రీరామనవమి బ్రహ్మో త్సవాలు అధికారికంగా జరగడానికి విశేషంగా కృషి చేశారు. అప్పట్లో పెద్ద పెద్ద డిబేట్లలో పాల్గొని ఒంటిమిట్ట రామాలయ గొప్పతనం చాటిచెప్పారు. దేవాలయాలలో జరిగే కళ్యా ణాలలో వ్యాఖ్యానం చేస్తారు. ఈ కార్యక్రమా లకు ఎటువంటి ధనము ఆశించకుండా శంకర్ పాల్గొంటారు. సత్యవాదిని ఆధ్యాత్మిక మాస పత్రిక సలహాదారులుగా వున్నారు.

ప్రారంభమైన కుష్టువ్యాధిగ్రస్తుల గుర్తింపు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండల పరిధిలోని పీహెచ్‌సీల (ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాలలు) పరిధిలో కుష్టువ్యాధిగ్రస్తు లను గుర్తించే సర్వే కార్యక్రమం బుధారం ప్రారంభమైంది. ఆరోగ్య కార్యకర్తలు ప్రతి ఇంటి వద్దకు వెళ్లి వ్యాధిగ్రస్తులను గుర్తించే ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా స్థానిక పీహెచ్‌సీలో జిల్లా డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ వీరభద్రయ్య ఆశాకార్యకర్తలతో సమావేశమై ఇందుకు సంబందించి దిశానిర్దే శం చేశారు. ఈ సందర్భంగా వీరభద్రయ్య మాట్లాడు తూ చర్మంపై స్పర్శలేని మచ్చలు, మందమైన మెరిసే జిడ్డు గల చర్మం, నొప్పిలేని బొడిపెలు వంటి లక్షణాలు ఉన్న వారు తమ ఇళ్ల వద్దకు వచ్చే ఆరోగ్య కార్యకర్తలకు చూపించాలని తద్వారా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పరీక్షలు కూడా నిర్వహించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ సూపర్‌వైజర్ ఓబులేసు కూడా పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేద్దాం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : జాతీయ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేద్దామని కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం స్టేట్ జనరల్ సెక్రెటరీ లీలాశ్రీనివాస్ కొండేటి పిలుపునిచ్చారు. బుధవారం భరత్ కళ్యాణ మండపంలో లీలాశ్రీనివాస్ అధ్యక్షత న పృథ్వి, చాంద్ బాష ల ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్న సైనికులు అందరూ కలిసికట్టుగా సమన్వయంతో పనిచేసి కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకు వద్దామన్నారు. రాష్ట్ర నాయకత్వంలో, జిల్లా నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రవేశ పెట్టిన పథకాలను గ్రామీణ ప్రాంతాల దృష్టికి తీసుకుపోయి ప్రజల్లో చైతన్యం తీసుకురావాలన్నారు 30 మందికి కొత్తగా పదవులు ఇవ్వడం జరిగిందన్నారు.ప్రజా సమస్యల పై దృష్టి పెట్టాలన్నారు.పిసిసి రాష్ట్ర కార్యదర్శి చార్లెస్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో,కేంద్రంలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీనే అన్నారు.కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పని కార్యకర్తలకు సూచించారు.పార్టీలో కష్టపడి పని చేసిన వారికి ప్రత్యేక గుర్తింపు ఉంటుందన్నారు.నేడు గురువారం కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని వైభవంగా జరపాలని కోరారు. కొత్తగా పదవులు పొందిన వారికి దిశానిర్దేశం చేశారు.పేద, బడుగు బలహీన వర్గాల ప్రజల పరిస్థితులు ఇబ్బందులను క్షేత్రస్థాయిలో తెలుసుకోవడానికి కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ 14 జనవరి 2024 న ఆదివారం ఉదయం మణిపూర్ లో భారత్ న్యాయ యాత్ర కార్యక్రమాన్ని విజయవంతం ప్రారంభిస్తున్నారన్నారు.ఈ యాత్ర 20 మార్చి 2024 వరకు ముంబై వరకు కొనసాగుతుందన్నారు.

బస్సు యాత్రను జయప్రదం చేయాలి

విశాలాంధ్ర- లక్కిరెడ్డిపల్లె : అన్నమయ్య జిల్లా వైఎస్ఆర్‌సిపి అధ్యక్షులు, రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో రేపు రాయచోటిలో జరగబోయే సామాజిక సాధి కార బస్సు యాత్రను ప్రతి ఒక్కరూ తరలి వచ్చి జయప్రదం చేయాలని లక్కిరెడ్డిపల్లె ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, జడ్పిటిసి రమాదేవి , మాజీ ఎంపీపీ అంబా బత్తిన రెడ్డయ్య లు పిలుపునిచ్చారు. మండలం లోని వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు, సర్పంచులు , ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు ,మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు రాయచోటికి తరలివచ్చి బిసి సామాజిక సాధికార యాత్రను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలే టిడిపికి విజయబాట

విశాలాంధ్ర-రామాపురం: రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అసమర్థ పాలన వల్ల అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారని రానున్న ఎన్నికల్లో ప్రజలు తెలుగుదేశం పార్టీని గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని రాయచోటి నియోజ కవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే ఆర్ రమేష్ కుమార్ రెడ్డి అన్నారు.రామాపురం మండలం పంచాయతీ గ్రామంలో బుధవారం రాష్ట్రానికి చంద్రబాబు గ్యారెంటీ బాదుడే బాదుడు కార్యక్రమాలు తెలుగుదేశం పార్టీ శ్రేణులతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కింద నుంచి పై వరకు అవనీతి రాజ్యమేలు తుందని ప్రజలు బాధలను పట్టించుకునే నాధుడే కరువయ్యారని చెప్పారు. ఏ పని కావాలన్నా ప్రజలు ముడుపులు చెల్లించుకోవలసిన దుస్థితి నెలకొందన్నారు. వైసీపీ ప్రభుత్వం పై ఉన్న వ్యతిరేకత స్పష్టంగా వుందన్నారు. నిజం మాట్లాడితే అమాయకులపై కేసులు పెట్టి వేధింపులు గురి చేస్తున్నారని ఇది ప్రజాస్వామ్య వ్యవస్థకు మాయని మచ్చగా మారుతుందన్నారు. రహదారుల అభివృద్ధికి కాలువల నిర్వహణ మరమ్మతు లకు ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో అవి అధ్వానంగా తయారయ్య అని పేర్కొన్నారు. మళ్లీ పాలనను సక్రమమైన మార్గంలో నడిపించాలంటే ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ను చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు .రాష్ట్రంలో జరుగుతున్న అరాచక పాలన అసమర్ధ నిర్ణయాలు విద్యుత్ పన్నుల పేరుతో మోపుతున్న ధారాల వల్ల వైసీపీ ప్రభుత్వం పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత కనిపిస్తుందని ఎప్పుడు ఎన్నికలు జరిగినా చంద్రబాబును గెలిపించాలని ఉత్కంఠతో ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రజలతో మమేకమై వారి యోగక్షేమాలు వారి సమస్యలు ప్రభుత్వ పనితీరు ప్రజలనడిగి తెలుసుకున్నారు. వైసీపీ ప్రభుత్వం హయాంలో పెంచిన ధరలు విద్యుత్ చార్జీలు బస్సు చార్జీలు గ్యాస్ డీజిల్ పెట్రోల్ నిత్యవసర వస్తువుల ధరలు ప్రజలకు వివరించడం వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని రమేష్ కుమార్ రెడ్డి ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకు లు రామ్మోహన్ రెడ్డి. బాలకృష్ణ .రమేష్. రమణయ్య. వెంకటేష్ కుమార్. తదితరులు పాల్గొన్నారు.

మహాసభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర స్థాయి ప్రథమ మహాసభను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ ఎంప్లా యిస్ సర్వీసెస్ అసోసి యేషన్ అధ్యక్షులు దొప్పలపూడి ఈశ్వర్ అన్నారు. బుధవారం కడప నగరపాలక సంస్థ నందు పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఆయన మాట్లాడు తూ రాష్ట్రంలో మున్సిపల్ ఎంప్లాయిస్ వర్కర్స్ ఎదుర్కొం టున్న సమస్య లపై అవగాహన కొరకు ఏడవ తేదీన విశాఖపట్నంలోని గురజాడ కళాక్షేత్రం నందు రాష్ట్ర స్థాయి మహాసభ ఏర్పాటు చేస్తున్నామని ప్రతి ఒక్కరూ హాజరై సభను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఇప్పటికే పదోన్నతులు అగమ్య గోచరంగా ఉన్నాయన్నా రు. దీర్ఘ కాలికంగా ఏ సమస్య పరిష్కారానికి నోచుకోని పరిస్థితి ఉంద న్నారు. నగరపాలక సంస్థలో పనిచేస్తు న్న అన్ని క్యాడర్ ఉద్యోగులు మినిస్టీరియల్ శానిటేషన్ టౌన్ ప్లానింగ్ ఇంజనీరింగ్ విభాగాలలో పనిచేస్తున్న ఉద్యోగు లు ఆఫీస్ సబార్నెట్లు వర్క్ ఇన్స్పెక్టర్లు కమ్యూనిటీ దేవల ప్మెంట్ సిబ్బంది డ్రైవర్లు వాటర్ సప్లై ఎలక్ట్రికల్ తదితర ఉద్యోగులతో కలిసి కృషి చేయడానికి అసోసియేషన్ అక్టోబర్ 14న ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం లో ప్రధాన కార్యదర్శి అక్కర బోయిన అప్పలరాజు వైస్ ప్రెసిడెంట్ విశ్వనాథ్ రెడ్డి నగరపాలక సంస్థ ఉద్యోగుల సంఘం ప్రెసిడెంట్ షకీల్ అహ్మద్ జనరల్ సెక్రెటరీ రవిబాబు ట్రెజరర్ లూకరాజు ఇతర నాయకులు శ్రీరాములు షరీఫ్ రెవిన్యూ ఆఫీసర్ భాస్కర్ గౌడ్ సీనియర్ అసిస్టెంట్ శివకుమార్ పాల్గొన్నారు.

బలిజ కులస్తులకు అండగా టిడిపి

విశాలాంధ్ర-వేంపల్లె: తెలుగుదేశం పార్టీ బలిజ కులస్తులకు ఎల్లవేళలా అండ గా ఉంటుందని ఆ పార్టీ నాయ కులు చంద్రాయుడు, పోతిరెడ్డి శివ, కావలి భాను కిరణ్, పోతిరెడ్డి నరసింహులు, శ్రీనివా సులు వెల్లడించారు. పులివెం దుల నియోజకవర్గం వేంపల్లిలో వారు బుధవారం విలేకరులతో మాట్లాడుతూ టిడిపి బలిజలకు ఏమి చేయలేదని కొంతమంది వైసిపి నాయకులు వ్యాఖ్యానించడం తగదన్నారు. కడప జిల్లా లో తెలుగు దేశం పార్టీ చాలా కాలం నుంచి ఒక పార్లమెంటు రెండు అసెంబ్లీ స్థానాలను అప్పగిస్తున్నాను ఇప్పుడు వైసీపీలో ఉన్న ఉండే సి రామచంద్రయ్యకు రాజ్యసభ మినిస్టర్ ఎమ్మెల్సీ నీ చేసిందే టిడిపి పార్టీనే అన్నారు.అలాగే వేంపల్లి ఎద్దుల కొండకు గండికి చైర్మన్ లను నియమిం చింది కూడా చేసిందే టిడిపి అని తెలిపారు.ఇలా చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నాయి బలిజల మీద ప్రేమ ఉంది అని చెబుతున్న వైసిపి పార్టీ ఇడుపులపాయి వీరన్న గట్టిపల్లెలో అత్యధిక లో బలిజలు ఉన్నారన్నారు. ఇడుపులపాయ గ్రామంలో ఇప్పటికీ రోడ్డు వసతి గాని పొలాల్లోకి వెళ్లడానికి దారులు గాని లేవు అదే గిడ్డింగా వారి పల్లి గ్రామానికి సంబంధించి బాత్రూంకు పోవడానికి కూడా తారు రోడ్డు వేసు కున్నారని ఆరోపించారు. అక్కడ అంత రెడ్లు ఉండాలి కాబట్టి వాళ్లు బ్రహ్మాం డంగా చేసుకున్నారని తెలిపారు. ఇడుపుల పా య గ్రామం లో అంతా బలిజలు ఉంటారు కాబ ట్టి వారిని పట్ల పక్షపాత వైఖరి అవలంబిస్తున్నారని అలాగే పులివెందులలో సిరి బండి విషయంలో బలిజల మనోభావాలు దెబ్బతినే విధంగా వైసీ పార్టీ విధానాలు ఉన్నాయని తెలిపారు. టీటీడీ చైర్మన్ ను బలిజలకు ఒకప్పుడు టిడిపి పార్టీ కేటాయించింది. వైసీపీ అధికారం లోకి వచ్చినప్పటి నుంచి టీటీడీ చైర్మన్ ను రెడ్లకే కేటాయిస్తూ వస్తుందని అది టిడిపికి వైసీపీకి బలిజల పట్ల ఉన్న ప్రేమ ఇప్పుడే వైసీపీకి బలిజల మీద అంత ప్రేమ ఉంటే గండి చైర్మన్ ఎలక్షన్ ముందు బలిజలకు ఎందుకు ఇవ్వాలి ముందే ఇవ్వచ్చు కదాఅని ప్రశ్నించా రు.మూడు నెలల్లో ముచ్చటగా చైర్మన్ చేసేందుకే ఇప్పు డు బలిజలకు కేటాయించి వాళ్ల వక్రబుద్ధిని నిరూపిం చుకున్నారని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా వైసీపీ బలిజ నాయకులు టిడిపి మీద పడి ఏడవడం కన్నా కుల అభివృద్ధి కోసం ఇంకా జాతి ఉన్నతి కోసం ప్రజలు మెచ్చుకునే విధంగా అధికారాన్ని ఉపయోగించు కోవాలని వైసిపి బలిజ నాయకులకు సలహా ఇచ్చారు.

జనసేన అభ్యర్థులను గెలిపించాలి

విశాలాంధ్ర - సుండుపల్లె : వైసిపిని చిత్తుచిత్తుగా ఓడించాలని రాజంపేట జన సేన పార్టీ అసెంబ్లీ ఇన్చార్జి మలిశెట్టి వెంకటరమణ పేర్కొన్నారు. మండలంలోని రాయవరం గ్రామపంచాయతీలోని జంగం పల్లి, కావలిపల్లి, కుడుంవాండ్లపల్లె పెదినేని కాలువ ఈడిగపల్లెలో బుధవారం ప్రజా బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ వైకాపా అరాచక పాలనను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. రానున్న ఎన్నికల్లో వైకాపాకు బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు. రాష్ట్రంలో జరుగుతున్న అరాచకాలు అక్రమాలు భూద%శీ%ధాలను విద్యావంతులు, ఉద్యోగులు, రైతులు, ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. జనసేన టిడిపి సంయుక్తంగా 2024 ఈ ఎన్నికల్లో అధికారంలోకి రావడం తథ్యం అన్నారు. జనసేన పార్టీ అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకురాలు సుగుణమ్మ జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్రంలో వైసీపీకి గడ్డుకాలం

విశాలాంధ్ర-బద్వేల్ : బద్వేల్ తెలుగుదేశం పార్టీ యువనేత రితీష్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా పల్లె పల్లెకు రితీష్ పాదయాత్ర 28 రోజులు ముగింపు కార్యక్రమం గోపవరం మండలంలోని బ్రాహ్మణపల్లెలో ముగిసింది. ఈ కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా వెంకటగిరి వైసీపీ రెబల్ ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా తెలుగుదేశం పార్టీ జనసేన సంయుక్తంగా 150 సీట్లకు తగ్గకుండా అధికారం చేపడతాయన్నారు. రాష్ట్రంలో వైఎస్ఆర్ సిపికి గడ్డు కాలమే ఏర్పడిందన్నారు. వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వ విధానాల వల్ల అటు ప్రజలు సొంత పార్టీ కార్యకర్తలు విసిగివేసారి పోయారన్నారు. రాష్ట్రాన్ని జగన్మోహన్ రెడ్డి దోపిడి రాజ్యం దొంగల రాజ్యంగా మార్చారన్నారు. తన సొంత పార్టీ ఎమ్మెల్యేలే మీరు మా నియోజకవర్గ అభివృద్ధి కొరకు మాకు నిధులు కేటాయించకుండా టికెట్లు నిరాకరిం చారని కొత్తవారికిచ్చినంత మాత్రాన అధికా రం రాదన్నారు. ముందుగా మార్చాల్సింది సీఎంగా మీ మైండ్ సెట్ మార్చుకోవాలని సొంత పార్టీ ఎమ్మెల్యే అంటున్నారన్నారు. సొంత నియోజకవర్గంలో కార్యకర్తలు నిరుత్సాహంతో ఈసారి అధికారం చేపట్టడం కల్ల అని వైసిపి అధికారంలోకి రావాలంటే ముందుగా వైసిపి పార్టీకి అధ్యక్షుడిగా సీఎం జగన్‌ను మార్చాలి అంటూ వైసీపీ రెబల్ ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి అన్నారు.

పదునైన వ్యూహాలతో చంద్రబాబు,పవన్ : నల్లారి

విశాలాంధ్ర-పీలేరు:కష్టాల్లో ఉన్న ప్రజల్ని కాపాడేందుకే తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు,జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జతకట్టారనితెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ ఇంచార్జ్ నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అన్నారు.ఆయన పీలేరు పట్టణంలో రైల్వే స్టేషన్,వినాయక నగర్,కామాటం పల్లి, జేకే కాలనీ, గాజుల వెంకటప్పవీధి తదితర ప్రాంతాల్లో తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో బాబు షూరిటీ-భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం ఇంటింటా ప్రచారం చేపట్టారు.ఆయన మాట్లాడుతూ వర్గాలవారీగా రంగాల వారీగా ప్రజలగొంతు నొక్కి వారికి అందుబాటులో ఉన్న సంక్షేమ పథకాలు దూరంచేసి పలురకాలుగా ఇబ్బందులుపెట్టిన జగన్మోహన్ రెడ్డికువచ్చే ఎన్నికల్లో ఓడించడానికి పదునైన వ్యూహాలతో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ జతకట్టి రాష్ట్రంలో పోటీ చేయనున్నారన్నారు. అధికారం ఉందంటూ అనవసరంగా అహంకారం, అసమర్ధతతో చంద్రబాబుపై అక్రమకేసులు నమోదు చేసి జైలుకుపంపి పాపాన్నిమూట కట్టుకున్నారని,కర్ణుడి చావుకు అనేక కారణాలన్నట్లు, తన గొయ్యి తానేతవ్వుకున్నారని, జగన్మోహన్ రెడ్డి ఒంటెద్దు పోకడ నిర్ణయాలతో రాష్ట్ర ప్రజలు అసంతృప్తిగా ఉన్నారని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, కార్యకర్తలు, నాయకులు, మహిళా సంఘాలు, నల్లారి అభిమానులు పాల్గొన్నారు.

ఉన్నస్థాయి దృష్టికి సమస్యలు : జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్

విశాలాంధ్ర- రాయచోటిటౌన్: అన్నమయ్య జిల్లాలో ఎంపీ లాడ్స్ నిధులు రూ.10 కోట్లతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులను పిఎఫ్ఎంఎస్‌లో వెంటనే ఆన్లైన్ చేయాలని జిల్లా కలెక్టర్ గిరీష పి.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం రాయచోటి కలెక్టరేట్లోని మినీ వీసి హాలులో ఎంపీ ల్యాడ్స్ నిధులతో జిల్లాలో చేపట్టిన పనుల పురోగతిపై సిపిఓ, పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యుఎస్, ఇరిగేషన్, మున్సిపల్, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ ల్యాడ్స్ నిధులతో ఆయా శాఖల ద్వారా జిల్లాలో చేపట్టిన పనులు ఎన్ని, పూర్తి చేసినవి ఎన్ని, ఇంకనూ పూర్తి చేయాల్సినవి ఎన్ని, నాణ్యతగా పనులు పూర్తి చేస్తున్నారా, సమస్యలు ఏమైనా ఉన్నాయా తదితర అంశాలలో సమీక్ష నిర్వహించి అధికారులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో ఎంపీ లాడ్స్ నిధులతో ప్రణాళిక ప్రకారం ప్రాధాన్యత పనులను చేపట్టడం జరిగింది. సదరు పనులను త్వరితగతిన పూర్తి చేయాల్సిన బాధ్యత ఆయా అధికారులపై ఉందన్నారు. పూర్తి చేసిన పనులకు సంబంధించి బిల్లులను పిఎఫ్ఎంఎస్ ఆన్లైన్లో వెంటనే అప్లోడ్ చేయాలన్నారు. ఈ సమావేశంలో సిపిఓ కృష్ణా నాయక్, ప్లానింగ్ శాఖ ఏడి వెంకట్, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ ప్రసన్న కుమార్, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా ఇరిగేషన్ అధికారి, రాయచోటి, మదనపల్లి, బి.కొత్తకోట మున్సిపల్ కమిషనర్లు, ఆయా ఇంజినీరింగ్ శాఖల ఈఈలు, జేఈలు పాల్గొన్నారు.

బర్రెకు వినతిపత్రం సమర్పించిన అంగన్వాడీలు

విశాలాంధ్ర-వాల్మీకిపురం: తమ న్యాయమైన కోరికలు నెరవేర్చాలని అంగన్వాడీలు చేపట్టిన నిరసన కార్యక్రమాలు, సమ్మె నేటితో 16వ రోజుకు చేరుకుంది. ప్రభుత్వం నుంచి ఎటువంటి హామీ లభించడం లేదని, నిర్లక్ష్యం వహిస్తు న్నారని ఆరోపించారు. ఈ మేరకు బుధవారం ఐసిడిఎస్ కార్యాలయ ఆవరణంలో బర్రెకు వినతిపత్రం అందజేశారు. నిరవధికంగా తమదైన శైలిలో గత పక్షం రోజులుగా అంగన్వాడీలు నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

వైఎస్ఆర్సిపితోనే రాష్ట్రం సస్యశ్యామలం: ఎమ్మెల్యే చింతల

విశాలాంధ్ర-పీలేరు: పేద ప్రజల పక్షపాతి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలనలోనే రాష్ట్రం సస్యశ్యామలంగా ఉందని స్థానిక ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి,మాజీ ఎమ్మెల్యే జీవీ శ్రీనాథరెడ్డిలు తెలిపారు. గడపగడప కార్యక్రమంలో భాగంగా పీలేరు ఎమ్మెల్యే చింతల రామ చంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే జీవీ శ్రీనాథ రెడ్డి, యువ నాయకులు జీవి రాకేశ్ రెడ్డి లు పీలేరు పట్టణంలోని మోడల్ కాలనీ, చిత్తూర్ రోడ్, ప్రశాంత్ నగర్లలో పర్యటించి గడపగడపకు తిరిగి ప్రభుత్వం అమలు చేస్తున్నటువంటి పథకాలను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా మన రాష్ట్ర ప్రభుత్వంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో అత్యంత కీలకమైన పథకాలను పేద ప్రజలకు మధ్యవర్తిత్వం లేకుండా అవినీతి లేకుండా అర్హత ప్రామాణికం చేసి ప్రతి ఒక్క లబ్ధిదారునికి తమ సొంత ఖాతాలో జమ అయ్యేటట్లు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు.అనూహ్యంగా ఈరోజు జగన్మోహన్ రెడ్డి ఆరోగ్యశ్రీ కార్డు విలువను 10 లక్షల నుండి 25 లక్షలకు పెంచడం జరిగిందన్నారు. గతంలో ఏ ప్రభుత్వము చేయనటువంటి విధంగా ప్రైవేటు పాఠశాలలకు దీటుగా నాడు నేడు కార్యక్రమాలు నిర్వహించి ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యను అవలంబించేదానికి అనుకూలంగా ఆధునిక పద్ధతులతో పాఠశాలలను రూపు దిద్దిన ఘనత జగన్మోహన్ రెడ్డి నని తెలిపారు. కనుక ప్రజలందరూ కూడా ఆలోచన చేసి పథకాలు అమలు అవుతున్నటువంటి మన ప్రభుత్వాన్ని వైఎస్ఆర్సిపి పార్టీని మరొకసారి దీవించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ సిపి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

భూ హక్కుల చట్టానికి వ్యతిరేకంగా 29న జరిగే ర్యాలీని జయప్రదం చేయండి

- భారత న్యాయవాదుల సంఘం పిలుపు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:మన రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన భూ హక్కుల చట్టానికి వ్యతిరేకంగా అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటిలో 29న జరపతల పెట్టిన ర్యాలీని జయప్రదం చేయాలని భారత న్యాయవాదుల సంఘం కడప అన్నమయ్య జిల్లాల వర్కింగ్ ప్రెసిడెంట్ టి.ఈశ్వర్, జాయింట్ సెక్రెటరీ ఖాదర్బాషా అన్నమయ్య జిల్లా న్యాయవాదుల సంక్షేమ సమితి జిల్లా అధ్యక్షులు రాజ్ కుమార్ రాజు ప్రజలందరికీ పిలుపునిచ్చారు. బుధవారం అంబేద్కర్ ఫ్లెక్సీ వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ భూ హక్కుల చట్టం అమలులోనికి వస్తే ప్రజల స్థిరాస్తుల హక్కులు పెను ప్రమాదంలో పడిపోతాయని కోర్టులకు వెళ్లే అవకాశం ఉండదని ఈ చట్టాన్ని వ్యతిరేకిస్తూ ఈనెల 29న శుక్రవారం ఉదయం 10 గంటలకు రాయచోటి ఎమ్మార్వో కార్యాలయం సమీపంలో ఉన్న అంబేద్కర్ ఫ్లెక్సీ వద్ద నుండి ప్రారంభం కానున్న ర్యాలీలో తెలుగుదేశం పార్టీ, జనసేన , కాంగ్రెస్, సిపిఐ ,సిపిఎం ,వి సి కె పార్టీ, భారతీయ అంబేద్కర్ సేన,ఆమ్ ఆమ్ ఆద్మీ పార్టీ ప్రజా సంఘాలు న్యాయవాద సోదర సోదరీమణులు ప్రజా సంఘాలు, ప్రజలు ప్రజాస్వామ్యకువాదులు పాల్గొని జయప్రదం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. విలేకరుల సమావేశంలో సీనియర్ న్యాయవాదులు ధనంజయకుమార్, స్పోర్ట్స్ సెక్రటరీ సిద్దయ్య, టీవీ రమణ సుబ్బరాయుడు బి.వి.రమణ, ఖిజరలి, భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాతయ్య, బాస్ నాయకులు రామకృష్ణ ,అక్బర్ అలీ రెడ్డయ్య రాజు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులుగా ఎస్ దర్బార్ భాష

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:కాంగ్రెస్ పార్టీ అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులుగా రాయచోటి పట్టణానికి చెందిన సీనియర్ నాయకులు ఎస్.దర్బార్ భాష ను నియమిస్తూ బుధవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గిడుగు రుద్రరాజు ఉత్తర్వులు జారీ చేశారు.గత 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ పార్టీ అభ్యర్థుల విజయంతో పాటు పార్టీ బలోపేతానికి విస్తృతమైన సేవలందించడమే కాకుండా పట్టణ, నియోజకవర్గ,జిల్లా స్థాయిలలో పలు పదవులలో కొనసాగుతూ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ఎస్.దర్బార్ భాష సేవలు పార్టీకి మరింత అవసరం అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన కాంగ్రెస్ రాష్ట్ర మీడియా చైర్మన్ తులసి రెడ్డి,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్,రాష్ట్ర మైనార్టీ విభాగం వైస్ చైర్మన్ కొత్వాల్ మహమ్మద్ రఫీ,డిసిసి అధ్యక్షులు షేక్ అల్లాబకష్, నియోజకవర్గ కాంగ్రెస్ నేత గోల్డ్ అల్లాబకష్,జిల్లా మైనార్టీ చైర్మన్ మన్సూర్ అలీఖాన్,జిల్లా సెక్రటరీ బషీర్,జిల్లా మైనార్టీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ లకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

అంగన్వాడీలకు ఎల్లవేళలా తోడుగా నిలుస్తాం..ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటి:అంగన్వాడీలకు ఎల్లవేళలా తోడుగా నిలుస్తామని వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. బుధవారం రాయచోటి పట్టణంలోని వైఎస్ఆర్ సిపి కార్యాలయంలో ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డిని నియోజక వర్గ పరిధిలోని అంగన్వాడీలు కలసి తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. మంత్రి బొత్సా సత్యనారాయణతో ఈ రోజే ఫోన్లో మాట్లాడుతానని ఆయన హామీ ఇచ్చారు. ఎన్నికల సమయంలో జీతాలు పెంచి పబ్బం గడుపుకునే మనస్తత్వం సీఎం జగన్ ది కాదన్నారు. ఎన్నికలు అయిన తరువాత మంచి చేయాలని చూసే గొప్ప మనస్తత్వమన్న నాయకుడన్నారు. టి డి పి హయాంలో అంగన్వాడీ వర్కర్లకు రూ.7 వేలు జీతం ఉండగా వైఎస్ఆర్ సిపి అధికారంలోకి వచ్చిన మరుసటి నెలలోనే రూ 11,500 లకు పెంచిన ఇషయాన్ని గుర్తు చేశారు. అలాగే హెల్పర్లు (ఆయాల)కు రూ 4500 నుంచి రూ.7 వేలకు పెంచారన్నారు. అలాగే ఉత్తమ సేవలందిస్తున్న అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లుకు ప్రోత్సాహంగా నెలకు రూ 500 చెల్లిస్తాందన్నారు. వర్కర్లు, హెల్పర్లుకు గరిష్ట వయో పరిమితిని 62 ఏళ్లకు పెంచడం, అంగన్వాడీ వర్కర్లకు తమ సర్వీసు చివరి నాటికి రూ 50 వేల బెనిఫిట్ ను రూ లక్షకు పెంచడం, హెల్పర్లకు సర్వీసు చివరి నాటికి బెనిఫిట్ రూ.20 వేల నుంచి రూ.40 వేలకు పెంచడంపై సానుకూల నిర్ణయాలు తీసుకున్నారన్నారు. వర్కర్లు, హెల్పర్లకు ఈ ఏడాది నుంచి ప్రమాద బీమా రూ.2 లక్షల వరకు చెల్లిస్తుండడం జగన్ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారుఆశ వర్కర్లకు రూ.3వేల నుంచి రూ.10 వేల వరకు వేతనాలను పెంచారన్నారు.ఎంఎల్ఏ కార్యాలయానికి విచ్చేసిన వందలాది మంది అంగన్వాడీలకు రుచికరమైన భోజన వసతిని కల్పించారు.

సర్వే నంబర్ 404లో కబ్జాపై అధికారులను నిలదీసిన పాలకుంట

విశాలాంధ్ర-పీలేరు:స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు ఎస్సీ ,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం తహసిల్దార్ ధనుంజయ్ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో భారతీయ అంబేద్కర్ సేన పాలకుంట శ్రీనివాసులు మాట్లాడుతూ పీలేరు మండలం, ముదుపుల వేముల పంచాయతీ, విద్యానగర్ కు చెందిన దళిత ప్రజలు ప్రభుత్వ భూమిలో సర్వే నంబర్ 404 లో చాలా దశాబ్దాలుగా పసలమంద వేసి సంక్రాంతి పండుగ జరుపుకునే వారిని, ఈ స్థలాన్ని ఒక వ్యక్తి కబ్జా చేసి దళిత ప్రజలకు ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ఎస్సీ, ఎస్టీ కాలనీలకు హరిజనవాడలు పేర్లు తొలగించాలని పార్లమెంటరీ చట్టం చెపుతున్నప్పటికీ నేటికి రెవెన్యూ అధికారులు అదే పేర్లతో వ్యవహారాల నడపడం చాలా బాధాకర విషయమన్నారు. అంబేద్కర్ భవనానికి స్థలం కేటాయించాలని పలుమార్లు వినతి పత్రాలు ఇచ్చినా కూడా ఎటువంటి స్పందన అధికారుల నుంచి రాలేదని ఇప్పటికైనా అంబేద్కర్ భవనానికి స్థలం చూపించాలని కోరారు.పీలేరు ప్రభుత్వ హాస్పిటల్‌లో పని చేయు డాక్టర్స్, ల్యాబ్ టెక్నీషియన్స్ ఏదో మొక్కుబడిగా డ్యూటీ చేస్తున్నారని ఆరోపించారు. డ్యూటీ టైం లో హాస్పిటల్లో ఉండకుండా వారి సొంత పనులకు ఎక్కువ సమయం కేటాయిస్తున్నారని, ప్రభుత్వ హాస్పిటల్‌లో కొంతమంది డాక్టర్స్ హాస్పిటల్ కి వచ్చే పేషెంట్లను బాధ్యతగా చూడకుండా ఈ ఆసుపత్రి నందు మీకు వైద్యం చేయాలంటే కొన్ని రోజులు సమయం పడుతుందన్నారు. మా సొంత హాస్పిటల్ అయితే ఒక్కరోజులో ఆపరేషన్లు చేస్తామని చెప్పి పేద ప్రజల దగ్గర అధిక మొత్తంలో వసూలు చేస్తున్నారన్నారు. ప్రైవేట్ స్కాన్ సెంటర్లతో ప్రభుత్వ డాక్టర్లు కుమ్మక్కు అయి పర్సంటేజీల కోసం కొందరు డాక్టర్ల పేద ప్రజలను డాక్టర్ చెప్పిన ల్యాబ్ లకే వెళ్లాలని ఆదేశాలు ఇవ్వడం చాలా బాధాకర విషయని ముదుపులవేముల పంచాయతీ, విద్యానగర్ ఎస్సీ కాలనీకి స్మశాన వాటిక లేక ఎస్సీ ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని అదేవిధంగా మండలంలోని పలు ఎస్సీ ,ఎస్టీ గ్రామాలకు స్మశానవాటికలు లేక చాలా దళిత, గిరిజన ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. మండలానికి 15వ ఆర్థిక సంఘం నిధుల క్రింద ఎంత అమౌంట్ మంజూరు అయిందో వాటి వివరాలు సంబంధిత అధికారులు తెలియజేయవలసిందిగా సంబంధిత తెలియజేయాలన్నారు. పీలేరు పట్టణం నందు ఉన్న ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యం ఫస్ట్ క్లాస్ నుండి టెన్త్ క్లాస్ వరకు ఎంత ఫీజులు వసూలు చేస్తారో నోటీసు బోర్డులో పెట్టాలని చాలా సందర్భాల్లో తెలియజేసిన ఇంతవరకు పెట్టకపోవడంలో ఆంతర్యం ఏమిటని మండిపడ్డారు.

ఉపాధి పథకాలను సద్వినియోగం చేసుకోవాలి- కేంద్ర బృందం

విశాలాంధ్ర-పీలేరు: రైతులు ఉపాధి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అలాగే ఉపాధి హామీ పనులకు వ్యవసాయ రంగానికి అనుసంధానం చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని కేంద్రం ఉపాధి నోడల్ అధికారి ప్రకాష్ ఖిచ్చి,సాంకేతిక అధికారి ఆత్వార్ పవర్ అన్నారు బుధవారం పీలేరు మండలం దొడ్డిపల్లి పంచాయతీ శివరామపురం, రేగల్లులో ఫారం ఫండ్, ఉద్యానవన పంటలు, బోరు బావుల్లో నీటిమట్టం పరిశీలించారు రైతులు ఉపాధి పథకాలను సద్వినియోగం చేసుకొని తద్వారా జీవన ప్రమాణాలను పెంపొందించుకోవాలని తెలిపారు అనంతరం కలికిరిలోని రూట్ మ్యాప్,రైస్ రైస్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్లను పరిశీలించారు వీరి వెంట పీలేరు ఎంపీడీవో మురళీమోహన్ రెడ్డి ఏపిడి నందకుమార్ రెడ్డి, సింగల్ విండో అధ్యక్షులు నారే వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ యువ క్రీడాకారుల ప్రతిభకు పదును

విశాలాంధ్ర -రాజంపేట: ఆడుదాం.. ఆంధ్ర ఆటల పోటీల ద్వారా గ్రామీణ ఆణిముత్యాలను వెలికి తీసి పదును పెట్టి వజ్రాలుగా తీర్చిదిద్దాలన్నదే సిఎం జగన్ లక్ష్యమని పెద్ద కరంపల్లి సర్పంచ్ అచ్చమ్మ, ఎంపీటీసీ వరదరాజు (బాబు) అన్నారు. బుధవారం మండల పరిధిలోని పెద్ద కరంపల్లి పంచాయతీలో పాఠశాల ప్రాంగణంలో ఆడుదాం ఆంధ్రా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వరదరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో నిన్నటి నుంచి ప్రారంభమైన ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలతో రాష్ట్ర వ్యాప్తంగా క్రీడా సంబరాలు ప్రారంభమయ్యాయని ఇవి దేశ చరిత్రకే ఓ మచ్చుతునకగా విలుస్తాయన్నారు. 47 రోజుల పాటు జరిగే ఈ క్రీడా పోటీల పండుగలో గ్రామీణ యువ క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభా పాటవాలను చాటు కోవాలని కోరారు. ఈ అవకాశాన్ని యువతి, యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అంతకుముంద క్రీడాకారులను పరిచయం చేసుకుని వారికి టీ షర్టులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వెంకటరాజు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మిట్స్ విద్యార్థులు స్మార్ట్ ఇండియా హాక్‌థన్ ప్రతిభ

విశాలాంధ్ర-మదనపల్లి: మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ నందు బి.టెక్ చదువుతున్న విద్యార్థులు అల్ ఇండియా కౌన్సిల్ అఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్, న్యూ ఢిల్లీ నిర్వహించిన స్మార్ట్ ఇండియా హాక్ థన్ 2023 లో ప్రతిభ కనపరిచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ అన్నారు.మహారాష్ట్ర రాష్ట్రము లోని ఖోలాపూర్ లోని ఖోలాపూర్ ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ లో నిర్వహించిన స్మార్ట్ ఇండియా హ్యాక్థన్ పోటీలలో చివరి సంవత్సరము సైబర్ సెక్యూరిటీ చదువుతున్న హర్ష, ఉమేష్ కుమార్, సివిల్ ఇంజనీరింగ్ చదువుతున్న మనోజ్ఞ, కార్తీక్ వర్మ, మూడవ సంవత్సరము చదువుతున్న దేవి మని, సిద్దిఖ్ లు సీనియర్ సాఫ్ట్వేర్ ఎడిషన్ లో రోబస్ట్ హ్యూమన్ టార్గెట్ డిటెక్షన్ అను ప్రాజెక్ట్ ను ఈ పోటీలలో తయారుచేసి ప్రశంసలు పొందినట్లు ఆయన అన్నారు. రెండు రోజుల పాటు నిర్వహించిన ఈ పోటీలలో విద్యార్థులు ఈ ప్రాజెక్ట్ ను తయారు చేసి వివరించి ప్రతిభ కనపరిచినట్లు, ఇందుకు గాని విద్యార్థులకు ప్రశంస పత్రము మరియు జ్ఞాపికను అందజేసినట్లు ఆయన అన్నారు. విద్యార్థులను కళాశాల కరెస్పాండంట్ డాక్టర్ యెన్. విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల,కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ విభాగాధిపతులు డాక్టర్ గంగ దేవి, దీపాంకర్ రాయ్, మరియు అధ్యాపకులు అభినందనలు తెలియజేసారు.

ఎమ్మెల్యే సొంత నిధులతో విద్యుత్ లైన్ల మార్పు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: గోపవరం గ్రామ పంచాయతీలోని ఇందిరానగర్‌లోని ఇళ్లపై 11కె.వి విద్యుత్ లైన్లను ఎమ్మెల్యే దాదాపు రూ.4లక్షలు తన సొంత నిధులతో మార్పు చేసే కార్యక్రమానికి ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి శ్రీకారం చుట్టారు. బుధవారం ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి గోపవరం గ్రామ పంచాయతీలోని ఇందిరానగర్ కాలనీలో ఆయన పర్యటించారు. ఇందిరానగర్ కాలనీలోని ఇళ్లపై 11కె.వి విద్యుత్ లైను మార్పుటకు ఎంత ఖర్చు అవుతుందని అడగడంతో దాదాపు రూ.4లక్షలు ఖర్చు అవుతుందని విద్యుత్ శాఖ ఏడీఈ వి.జి శ్రీనివాసులరెడ్డి పేర్కొనడంతో వెంటనే రూ.4లక్షలు తన సొంత నిధులు ఇస్తానని, విద్యుత్‌లైన్‌ను మార్పు చేసి ఈ ప్రాంతంలోని ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. అనంతరం పత్రికల వారితో ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ దాదాపు 30సంవత్సరాలుగా గత పాలకులు ఈ ప్రాంత ప్రజల ఇబ్బందులు గుర్తించక పోవడం దారుణం అన్నారు. విద్యుత్ లైన్లు తమ ఇళ్లపై వెళ్లడంతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని 40కుటుంబాలు ఇబ్బందులు పడుతూ జీవనం సాగిస్తున్నారు. నాయకునిగా తన కర్తవ్యాన్ని ప్రజలకు పడుతున్న ఇబ్బందులను గుర్తించి రూ.4లక్షల సొంత నిధులతో విద్యుత్ లైన్లను మార్పు చేయిస్తున్నానన్నారు. అలాగే సీసీ రోడ్డుకు ఎస్టిమేషన్ వేసి త్వరలో రోడ్డు కూడ ఏర్పాటుచేస్తామని, ప్రజలకు హామీ ఇచ్చారు. గోపవరం సర్పంచ్ మోసె, వైసీపీ నాయకులు కొండయ్య, ఉప ఎంపీపీ దస్తగిరిరెడ్డి, వార్డు మెంబర్లు ఆదినారాయణరెడ్డి, అరుణ, మండల జేఏసీ కన్వీనర్ ఓబయ్యయాదవ్, నాగిపోగు శ్రీరాములు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు బాల లక్ష్మయ్య మాదిగ, సాకె బద్రి, సంతోష్‌కుమార్, చిన్నరాజు, వీరయ్య, ఖాసీం, కళ్యాన్, వెంగమణి, కమ్మగిరి రాముడు, ఎల్లనూరు ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్‌కు సర్వం సిద్ధం:ఎంఈవో

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : స్థానిక సెయింట్ జోసెఫ్ జూనియర్ కాలేజీ మరియాపురం,కడప నందు ఈనెల 28, 29 తేదీలలో నిర్వహించబోయే 'రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్' సన్నాహక సమావేశాలు బుధవారం 27వ తేదీ కడప జిల్లా విద్యాశాఖ అధికారి వై.రాఘవరెడ్డి అధ్యక్షతన జరిగినది. దీనికి సంబంధించిన మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు మరియు స్కూల్ అసిస్టెంట్లు ఏర్పాటు చేసిన సన్నాహక కమిటీలలో వారి వారి విభాగాలలో పని విభజన చేశారు. ఆయా కమిటీల వారు సైన్స్ ఫెయిర్ ను చక్కగా నిర్వహించడానికి పలు సూచనలు ఇచ్చారు. ఆ తర్వాత కమిటీల వారీగా నిర్ణయాలను తీసుకున్నారు. ఈ సందర్భంగా కడప జిల్లా విద్యాశాఖ అధికారి వై రాఘవరెడ్డి మాట్లాడుతూ అన్ని జిల్లాల నుంచి అన్ని రకముల ప్రభుత్వ పాఠశాలల జిల్లా స్థాయిలలో మూడు విభాగాలలో ఒక్కొక్క విభాగానికి మూడు చొప్పున మొత్తం ఒక్కొక్క జిల్లా నుంచి తొమ్మిది ప్రాజెక్టులు మొత్తం 26 జిల్లాల నుంచి 234 ప్రాజెక్టులు పోటీ పడతాయని తెలియజేశారు. ఈ ప్రాజెక్టులకు ముందుగా తెలియజేసిన 8 అంశాలపై ఉంటాయని తెలియజేశారు. అన్ని జిల్లాల నుంచి వచ్చే ప్రాజెక్టులలో 28వ తేదీ ఉదయం 9 గంటలకు స్థానిక సెయింట్ జోసెఫ్ జూనియర్ కళాశాల మరియాపురం నందు మొత్తం 234 ప్రదర్శనలు ప్రదర్శించబడతాయని తెలియజేశారు. రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ ను ప్రతిష్టాత్మకంగా తీసుకుని అన్ని రకాల సదుపాయాలతో నిర్వహణకు సిద్ధమయ్యామని తెలిపారు.. కడప ఉప విద్యాశాఖ అధికారి జి. రాజగోపాల్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వై రాఘవరెడ్డి, ఉప విద్యాశాఖ అధికారి జి.రాజగోపాల్ రెడ్డి, చింతకొమ్మదిన్నె మండల విద్యాశాఖ అధికారి వి.వెంకటరామిరెడ్డి, డిసిఇబి సెక్రటరీ శంకరయ్య, జిల్లా సైన్స్ ఆఫీసర్ మహేశ్వర్ రెడ్డి, కమిటీ కన్వీనర్లు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉద్యోగస్తులు విధివిధానాలలో సక్రమంగా పనిచేయాలి

జిల్లాపరిషత్ ఉపముఖ్య కార్య నిర్వహణ అధికారి వెంకటరమణారెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : జిల్లాలోని గ్రామీణ సచివాలయంలో పనిచేస్తున్న సచివాలయ సిబ్బందికి నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ నందు మూడవ బ్యాచ్ శిక్షణ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా పరిషత్ ఉప ముఖ్య కార్య నిర్వహణ అధికారి వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ శిక్షణ కాలములో తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకొని తమ తమ వీధి నిర్వహణలో మెలకువలను నైపుణ్యాలను మెరుగుపరుచుకొని గ్రామాలలో ప్రజలకు ఇంకా మెరుగైన సేవలు అందించి గ్రామీణాభివృద్ధిలో చురకగా పాల్గొని ప్రజల సంక్షేమము, గ్రామీణాభివృద్ధి పెంపుదించవలసినదిగా సూచించారు జిల్లా గ్రామ వార్డు సచివాలయ కార్యాలయ పరిపాలన అధికారి సి రామకృష్ణయ్య మాట్లాడుతూ విధి నిర్వహణలో ఉన్నతాధికారుల పట్ల ,గ్రామస్తుల పట్ల గౌరవభావంతో ఉంటూ ప్రజల సమస్యలను సహృదయంతో అర్థం చేసుకుని వాటిని పరిష్కరించవలసిందిగా సూచించారు. ఉద్యోగి తమ జాబ్ చార్ట్ ప్రకారం కచ్చితంగా పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఇంతియాజ్ అహ్మద్ ,రీజనల్ కోఆర్డినేటర్ ఎన్ సుబ్బ రామిరెడ్డి పాల్గొన్నారు.

చెకుముకి సైన్స్ సంబరాలు 2023

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : మరియాపురంలోని పీస్ ఇస్లామిక్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు శాస్త్రీయ అధ్యయనం! శాస్త్రీయ ఆలోచన! శాస్త్రీయ ఆచరణ! తో జన విజ్ఞాన వేదిక 12.12.2023 న నిర్వహించినటు వంటి చెకుముకి సైన్స్ సంబరాలు 2023 లో భాగంగా పాఠశాలలో నిర్వహించిన సైన్స్ చెకుముకిలో తమ పాఠశాల విద్యార్థులు షక్. మెహనాజ్ 8వ తరగతి (ఫస్ట్ ప్లేస్), షేక్. అద్నాన్ (సెకండ్ ప్లేస్), షేక్ ఇస్మాయిల్, షేక్ అబ్దుల్ అజీజ్ (థర్డ్ ప్లేస్). తమ పాఠశాల విద్యా ర్థులు మండల స్థాయిలో కూడా పాల్గొన్నారని, వారికీ సర్టిఫికెట్, మెడల్ మండల స్థాయిలో షీల్డ్ వచ్చాయని పీస్ స్కూల్ డైరెక్టర్ సయ్యద్ గౌస్ పీర్ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ వారిని అభినందించారు. అలాగే విద్యార్థుల విజయానికి కృషి చేసినటువంటి సైన్స్ ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేసారు.

రాక్షస పాలనకు చరమగీతం పాడండి

విశాలాంధ్ర-కొండాపురం: వైఎస్సార్ సీపీ అధినేత జగన్‌మోహన్ రెడ్డి అధికారంలో రాకముందు అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలం అయ్యారని, రామరాజ్యం తెస్తానని హామీ ఇచ్చి ఎన్నికల్లో గెలిచిన తరువాత రాక్షస పాలన తీసుకువచ్చాడని, రాబోయే ఎన్నికల్లో రాక్షస పాలనకు చరమగీతం పాడాలని జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దేవగుడి భూపేష్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రమైన కొండాపురంలో అంగన్వాడీలు కొనసాగిస్తున్న నిరసన సమ్మె కార్యక్రమంలో పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో అంగన్వాడి వర్కర్లను ఆదుకొని వారికి అండగా నిలబడటం జరిగిందని పేర్కొన్నారు. ఇప్పుడు ప్రభుత్వం వారి పట్ల మొండిగా వ్యవహరిస్తుందని ధ్వజమెత్తారు. 2024 ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టడం ఖాయం అని, అంగన్వాడి సమస్యల పరిష్కా రానికి టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు కూడ హామీ ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. నియోజిక ˊవర్గంలో అంగన్వాడి టీచర్లు మరియు హెల్పర్ల సమస్యలకు మీలో ఒకడిగా ఉంటూ మీకు న్యాయం చేయడంలో తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి మద్ధతు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గండ్లూరు నాగేశ్వర్‌రెడ్డి, సీఎం ఇంది రమ్మ, పద్మజ, అరుణ్ కుమార్‌రెడ్డి, గోరుశెట్టి బాబు, రామలింగారెడ్డి పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర-కొండాపురం: తెలుగుదేశం పార్టీతోనే అభివృద్ధి సాధ్యం అవుతుందని కొండాపురం తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ గోరుశెట్టి బాబు పేర్కొన్నారు. బాబు ష్యూరిటీ-భవిశ్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో బాగంగా కొండాపురంలో ఆయన ఇంటింటికి వెల్లి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే మహిళలకు, నిరుద్యోగులకు, రైతులకు ప్రభుత్వం నుంచి వచ్చే పధకాల గురించి వివరించారు. కావున ప్రతి ఒక్కరు ఆలోచించి తెలుగుదేశం పార్టీకి ఓటు వేయాలని కోరారు.

250 మందికి కంటి పరీక్షలు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక పురపాలిక పరిధి ప్రకాష్‌నగర్ కాలనీలోని ఎంపీపీ పాఠశాలలో భారతి సిమెంట్ పరిశ్రమ యాజమాన్యం సౌజన్యంతో పుష్పగిరి ఆసుపత్రి వైద్యులు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని బుధవారం నిర్వహించారు. మొత్తంగా 250 మందికి కంటి పరీక్షలు పూర్తి చేశారు. అవసరమైన వారికి కంటి అద్దాలు పంపిణీ చేశారు. కార్యక్రమాన్ని వైసీపీ జిల్లా కార్యదర్శి దండె రవిప్రకాశ్ పర్యవేక్షించారు. కార్యక్రమంలో వైద్యులు వినోద్‌కుమార్, ఆర్గనైజర్ అమరనాథరెడ్డితో పాటు ఏఎన్ఎంలు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కార్యాలయాన్ని ముట్టడించిన అంగన్వాడీలు

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు ఎంపీడీవో కార్యాలయం నుంచి ర్యాలీగా 17వ రోజు తమ సమస్యలను పరిష్కరించాలంటూ మైదుకూరు లో ఎమ్మెల్యే రఘురామిరెడ్డి కార్యాలయాన్ని ముట్టడించిన అంగన్వాడీ కార్యకర్తలు ఎమ్మెల్యే కార్యాలయం వద్ద బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.మధ్యాహ్నం లోపల ఎమ్మెల్యే రఘురామి రెడ్డి తమ దీక్ష శిబిరాన్ని సందర్శించి వినతి పత్రం తీసుకోవాలని డిమాండు చేశారు. లేని పక్షంలో అయన ఎక్కడ ఉంటె అక్కడకు వెళ్ళి నిరసన తెలియజేస్తామని హెచ్చరించిన అంగన్వాడీ నాయకురాలు ఎమ్మెల్యే కార్యాలయం ముట్టడిలో సిపిఎం నాయకులు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

విశాలాంధ్ర -కమలాపురం : స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం ఆవరణంలో ఏఐటియుసి నాయకుడు పి చంద్రశేఖర్ సిఐటియుసి నాయకుడు కామనూరు శ్రీనివాస్ రెడ్డి ఏఐటీయూసీ, సిఐటియుసి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకురాలు ఆధ్వర్యంలో బుధవారం16 రోజు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తమ మద్దతు తెలిపేందుకు సిఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబుల్ కొండారెడ్డి హాజరై తమ మద్దతును తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా తప్పుడు వైఖరి విడనాడాలని కోరారు. రాష్ట్రంలో 56 వేల అంగన్వాడీ కేంద్రాలలో లక్షా ఆరువేల మంది టీచర్లు హెల్పర్ల న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వం వెంటనే స్పందించి కార్మికులకు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో అన్ని రంగాలను, ప్రజా సంఘాలను కలిపి కార్మికులకు మద్దతుగా చలో విజయవాడ ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ క్లస్టర్ అధికారిని రాణి జ్యోతి సిఐటియుసి జిల్లా నాయకురాలు ఆర్ లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో ఆరు ప్రాంతాలల్లో బహిరంగ సభలు

- సోనియా, రాహుల్, ప్రియాంక, ఖర్గేలు రావాలని ఆహ్వానం
- ఢిల్లీలో ఏపీ వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్యంఠాగూర్‌కు తులసిరెడ్డి వినతి

విశాలాంధ్ర-వేంపల్లె: రాబోవు సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్‌లో ఆరు ప్రాంతాలలో కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో బహిరంగ సభలు నిర్వహించాలని, ఈ బహిరంగ సభలకు కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీతో పాటు రాహుల్, ప్రియాంక్, మల్లికార్జున ఖర్గేలు రావాలని ఏపీ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్యంఠాగూర్‌కు ఢిల్లీలో పీసీసీ చీఫ్ మీడియా చైర్మన్ తులసిరెడ్డి బుధవారం ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా ఢిల్లీ నుంచి తులసిరెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్‌పార్టీ బలియమైన శక్తిగా ఎదిగేందుకు సన్నాహాలు ప్రారంభించామన్నారు. ఆ మేరకు ఏపీలో విశాఖ, రాజమహేంద్రవరం, అమరావతి, కడప, పులివెందుల ప్రాంతాలల్లో బహిరంగ సభలు నిర్వహించాలని ఠాగూర్‌ను కోరామన్నారు. ఆరుసూత్రాల అమలు కార్యక్రమానికి కాంగ్రెస్ అధిష్ఠానం నిర్దిష్టమైన హామీనివ్వాలని కోరినట్లు తెలిపారు. అలాగే కాంగ్రెస్‌పార్టీలో మునుపటి అగ్రశ్రేణి నాయకులు తిరిగి కాంగ్రెస్‌లో చేరేందుకు కృషి చేయాలని ఠాగూర్‌కు విన్నవించామన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్‌పార్టీకి పూర్వవైభవం తీసుకొచ్చేందుకు తీవ్రస్థాయిలో కృషి చేస్తున్నావ ఎన్నారు. గెలుపే ధ్యేయంగా ముందుకు వెళ్లేందుకు కార్యకర్తలను కార్యోముఖులను చేస్తామన్నారు. విభజన వల్ల తీవ్రంగా నష్టపోయిన ఆంధ్రప్రదేశ్‌ను గట్టెక్కించేందుకు వ్యూహరచన ప్రారంభించామన్నారు. కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రాగానే ఆరు సూత్రాల అమలు కార్యక్రమానికి అధిక ప్రాధాన్యతనిస్తామన్నారు. ఇందులో ప్రధానంగా రూ.500లకే వంట గ్యాస్ సిలెండరు, రూ.3లక్షల వరకు వ్యవసాయ రుణమాఫీ, ప్రతి పేద కుటుంబానికి నెలకు రూ.1500లు ఆర్థికసాయం అలాగే ఏపీకి ప్రత్యేకహోదా, పోలవరం నిర్మాణ బాధ్యత, కడపకు ఉక్కు పరిశ్రమ, రాయలసీమకు ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ తదితర అంశాలను పూర్తిస్థాయిలో నెరవేరుస్తారని తులసిరెడ్డి వెల్లడించారు. దేశంలోనూ రాష్ట్రంలోనూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేందుకు తమకు అన్ని అనుకూల పరిస్థితులు ఉన్నాయన్నారు. కావున ప్రజలు కూడా కాంగ్రెస్‌ను గెలిపించాలని ఆయన విజ్ఞప్తిచేశారు.

టీడీపీ ఆధ్వర్యంలో భవిష్యత్‌కు గ్యారెంటీ

నేతలకు ఘనస్వాగతం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : అభిమానం ఉప్పొంగింది. .పసుపుజెండా రెపరెపలాడింది ..శ్రేణులు టీడీపీ నేతలకు అఖండ స్వాగతం పలుకుతూ బాబు షూరిటీ -భవిష్యత్‌కు గ్యారెంటీ పేరిట విస్తృతంగా పర్యటించారు. నియోజకవర్గ ఇన్‌చార్జి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి నాలుగవ వార్డులో ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఆద్యంతం ప్రజల సమస్యలు తెలుసుకుంటూ దోపిడీ ప్రభుత్వానికి చరమగీతం పాడదామని భూపేష్ ప్రజలకు పిలుపునిచ్చారు. నాయకులు, కార్యకర్తలతో కలిసి భూపేష్ కాలినడకన ప్రతి ఇంటి వద్దకు వెళ్లి ప్రజల యోగక్షేమాలు తెలుసుకోవడంతో పాటు 2024 ఎన్నికల్లో పసుపుజెండా రెపరెపలాడేందుకు సహకరించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా పార్టీ వార్డు ఇన్‌చార్జులు సిరిగిరెడ్డి జంగంరెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో పూలవర్షం కురిపిస్తూ బాణాసంచా పేలుళ్లు, డప్పు వాయిద్యాలతో ఘనస్వాగతం పలికారు. పూలమాలలు, దుశ్శాలువలతో నేతలను ఘనంగా సత్కరించారు. వైసీపీ పాలనలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను భూపేష్ ఈ సందర్భంగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసులు రెడ్డి, రాష్ట్ర నాయకులు సిఎం సురేష్ నాయుడు, మండల పర్యవేక్షకులు చదిపిరాళ్ల జయరామిరెడ్డి, బాధ్యులు మాలేపాడు మోహన్‌రెడ్డితో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులను ప్రదానం

విశాలాంధ్ర- కమలాపురం : నియోజకవర్గం పరిధిలోని వీరపునాయునిపల్లె మండల పరిధిలో గల ఎన్.పాలగిరి సమీపంలోని కాశిరెడ్డినాయన ఆలయంలో కాశిరెడ్డి నాయన ఆరాధన సందర్భంగా న్యూ క్యాటగిరి బండలాగుడు పోటీలు నిర్వహించారు. ఈ న్యూకేటగిరి విభాగం విజేతలు ఎస్. కొత్తూరు, నంద్యాల జిల్లా బీరం సుబ్రహ్మణ్యేశ్వర రెడ్డి, మాశనపల్లె కంబైన్డ్ కవ్వా బాలయ్య, పత్తూరు. సాకం బ్రహ్మానందరెడ్డి, కీర్తిపల్లె కంబైన్డ్ మీసాల కిరణ్, కొత్తపులూరు చిట్టిబోయిన భరత్ కుమార్ యాదవ్ రంగశాయిపల్లె, వైఎస్ఆర్ జిల్లా.. మార్తల వెంకటసుబ్బారెడ్డి, కొత్తపల్లి, వైఎస్ఆర్ జిల్లా. మామిళ్ళ సుబ్బారెడ్డి, కేశాపురం, వైఎస్ఆర్ జిల్లా...చాగంరెడ్డి శివగోవింద్ రెడ్డి, యర్రగుంట్ల, అనంతపురం జిల్లా.నిమ్మకాయల భాస్కర్ బేస్తవారిపల్లె, వైఎస్ఆర్ జిల్లా గాండ్లపెంట జతిన్ విహన్, నల్లయ్యగారిపల్లె, వైఎస్ఆర్ జిల్లా బొజ్జనబోయిన సాయితేజ యాదవ్, పెద్ద చీపాడు, వైఎస్ఆర్ జిల్లా .తోగర్చేటి వేంకటేశ్వర శర్మ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రదానం కార్యక్రమాన్ని విద్యాసంస్థల అధినేత నాయుడు. బహుమతులను అందజేశారు. రామ్ రెడ్డి పల్లి రాంప్రసాద్ రెడ్డి నిర్వాహకులు లక్ష్మిరెడ్డి తదితరులు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

ఇంటింటా టిడిపి ప్రచారం

విశాలాంధ్ర -కమలాపురం : తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్ర బాబు నాయుడు మహానాడులో ప్రవేశపెట్టిన బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంపై ఇంటింటా తెలుగుదేశం ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలుగు దేశం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం మండల పరిధిలోని నలింగాలపల్లె గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం పై ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతకుముందే గ్రామస్తులు పుత్తా నరసింహారెడ్డికి ఘనంగా స్వాగతం పలికిన టిడిపి అధికారంలోకి వస్తే ఇచ్చే సూపర్ సిక్స్ పథకాలను మహిళలకు వివరించారు.ఆ గ్రామానికి చెందిన సుబ్బిరెడ్డి అనుచరులతో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పార్టీ కండువాను కప్పి గౌరవంగా పార్టీలో ఆహ్వానించారు.అందరికీ తాను పార్టీ అన్ని విధాలా అండగా ఉంటామని ఆయన భరోసానిచ్చిన అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు ఇంటి ఇంటికి వెళ్లి వివరించడం జరిగింది .దీపం పథకం క్రింద ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్ లు, ఉచితంగా అందిస్తారన్నారు 18 సంవత్సరాలు నిండిన మహిళలకు నెలకు రూ. 1500, చదువుకునే చిన్న పిల్లలు ఎంత మంది ఉంటే అంతా మందికి ఒక్కక్కరికి రూ. 15000 వర్తిస్తుందని తెలిపారు జిల్లాలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కలదు, అని వివరిస్తూ భవిష్యత్తుకు భరోసా ఇచ్చారు. అంతకుముందే తెలుగుదేశం మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ కార్యక్రమానికి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాఘవరెడ్డి జిల్లా మైనార్టీ అధ్యక్షుడు బాషా నియోజకవర్గం రైతు అధ్యక్షుడు చాపాడు ప్రభాకర్ రెడ్డి కాపు ప్రచార నాయకుడు దాది రామయ్య కంకర సుబ్బారెడ్డి ఆరోగ్య కేంద్రం మాజీ చైర్మన్ జంపాల నరసింహారెడ్డి సుబ్బయ్య జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ వేణుగోపాల్ రెడ్డి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.